ప్రజాశక్తి
మంగళవారం 28 ఫిబ్రవరి 2023 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

సిఎంకు సమస్యలతో స్వాగతం

- బీమా కోసం పసుపు రైతుల ఎదురుచూపు
- అసంపూర్తిగా పెదరావూరు-నందివెలుగు రోడ్డు విస్తరణ
- ప్రభుత్వ కళాశాల కోసం విద్యార్థుల గోడు
- కాల్వలకు మరమ్మతుల్లేక సాగునీటికి ఇబ్బందులు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తెనాలికి మంగళవారం రానున్న నేపథ్యంలో నియోజకవర్గం ప్రజలు ఆయనకు సమస్యలతో స్వాగతం పలుకుతున్నారు. కొన్నేళ్లుగా నియోజకవర్గంలో అనేక సమస్యలు వెంటాడుతున్నాయి. వీటిపై ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు సానుకూల స్పందన లేదు. ప్రధానంగా వ్యవసాయ, నీటి పారుదల, రహదారులు, భవనాలు, విద్యా, వైద్య శాఖలకు సంబంధించిన అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 2013లో మంజూరైన పెదరావూరు-నందివెలుగు రహదారి విస్తరణ అసంపూర్తిగా ఉంది. ఈ రహదారి నిర్మాణ పనులు సగం మేరకు పూర్తయ్యాయి. తెనాలి బస్టాండ్ నుంచి ఒకవైపు మాత్రమే పూర్తికాగా రెండో వైపు పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటోంది. నాలుగు లైన్ల విస్తరణ నందివెలుగు నుంచి మంగళగిరి వరకు పొడిగించాలని తాజాగా ఎమ్మెల్యే శివకుమార్ అధికారులకు ప్రతిపాదించారు. రూ.240 కోట్ల అంచనాలతో జిల్లా అధికారులు ఈ ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపినా అనుమతి రాలేదు. తెనాలిలో ట్రాఫిక్ రద్దీ పెరుగుతున్నా రహదారుల విస్తరణ పూర్తి కావడం లేదు. తెనాలిలో ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ప్రతిపాదనలు కార్యరూపం దాల్చలేదు.

తెనాలి డివిజన్‌లో పసుపు ▶ 2లో



విస్తరణ పూర్తి కాని నందివెలుగు రోడ్డు దుస్థితి



సభా వేదిక వద్ద ఏర్పాట్ల పరిశీలనలో గోపాలకృష్ణద్వివేది, కలెక్టర్, రఘురాం తదితరులు

నేడు తెనాలికి ముఖ్యమంత్రి జగన్

ఏర్పాట్లు పూర్తి - పరిశీలించిన అధికారులు, ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-తెనాలి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి రాకకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. మూడవ విడత రైతు భరోసా, పిఎం కిసాన్, ఇన్‌పుట్ సబ్సిడీ పంపిణీ కోసం తెనాలి సిఎం జగన్ మంగళవారం రానున్నారు. ఈ నేపథ్యంలో మార్కెట్ యార్డు ప్రాంగణంగో సభావేదికను, సుల్తానాబాద్ కవిరాజా లేఔట్‌లో హెలిప్యాడ్‌ను అధికారులు సిద్ధం చేశారు. ఏర్పాట్లను రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, జిల్లా ▶ 2లో

సిఎం పర్యటన ఇలా..

ముఖ్యమంత్రి పర్యటన వివరాలను సిఎం కార్యాలయం విడుదల చేసింది. వాటి ప్రకారం.. సిఎం మంగళవారం ఉదయం 9.50 తాడేపల్లిలోని తన నివాసం నుంచి బయలుదేరి 9.55కు హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. 10 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి 10.15కు తెనాలి కవిరాజా లే ఔట్‌కు చేరుకుంటారు. అక్కడ ప్రజాప్రతి నిధులతో 10 నిముషాలు మాట్లాడతారు. అక్కడి నుంచి 10.25కు బయలుదేరి రోడ్డు మార్గం ద్వారా వ్యవసాయ మార్కెట్ కమిటీలోని సభా వేదికకు 10.35కు చేరుకుంటారు. అక్కడ వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను 10.35 నుంచి 10.45 వరకూ పరిశీలిస్తారు. 10.45కు వైఎస్సార్ రైతు భరోసా, పిఎం కిసాన్, ఇన్‌పుట్ సబ్సిడీ పంపిణీని బటన్ నొక్కి ప్రారంభించి మాట్లాడతారు. మధ్యాహ్నం 12.10 గంటలకు సభ ముగించి, రోడ్డు మార్గంలో కవిరాజా లేఔట్‌లో హెలిప్యాడ్‌కు 12.20కు చేరుకుంటారు. అక్కడ 12.25 గంటల నుండి 12.40 వరకు స్థానిక ప్రజాప్రతి నిధులతో మాట్లాడతారు. 12.45కు హెలికాప్టర్‌లో తాడేపల్లికి బయలుదేరి వెళతారు.

పెత్తందారుపై రౌడీషీట్ తెరవాలి

దాడికి గురైన దళితురాలికి కెవిపిఎస్, సిఐటియు నాయకుల పరామర్శ

ప్రజాశక్తి - నరసరావుపేట



బాధితురాలిని పరమర్శిస్తున్న రవిబాబు, ఆంజనేయనాయక్

నాదెండ్ల మండలం సాతులూరులో దళిత కుటుంబంపై దాడి చేసిన పెత్తందారుడు సంధిరెడ్డి అశోక్‌ను కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రవిబాబు డిమాండ్ చేశారు. దాడికి గురై నరసరావుపేట ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సాతులూరుకు చెందిన బాధితురాలు కోటా రాణిని రవిబాబుతోపాటు సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయ నాయక్, నాయకులు శ్రీను సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితురాలు మాట్లాడుతూ తాము కౌలుకు సాగు చేస్తున్న పొలానికి నీరు పెట్టుకునే విషయంలో వివాదం వచ్చిందని, దీంతో తన భర్తపై అశోక్ దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడని తెలిపారు. దీనిపై తాము పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు రాజీ కోసం అశోక్ ఒత్తిడి చేస్తున్నారని, రాజీ చేసుకోకుంటే పొలం వద్దకు ఎలా వస్తారో చూస్తా.. అంటూ బెదిరిస్తున్నారని తెలిపారు. తాను చేస్తున్న పనినీ పోగొట్టాడని వాపోయారు. వైసిపికి చెందిన వారితోనూ ఒత్తిడి తెచ్చినా తాము అంగీకరించలేదని, దీంతో పొలానికి వెళ్లి వస్తున్న తనపై అశోక్ కొడవలితో దాడి చేశాడని వివరించారు. అనంతరం రవిబాబు మాట్లాడుతూ తొలిసారి దాడి చేసినప్పుడు పోలీసులు సరిగా చర్యలు తీసుకోపోవడం వల్లే రెండోసారి దాడి చేశాడని అన్నారు. అధికార పార్టీ అండదండలు ఉన్నాయననే అహంగారంతో ఇందుకు పాల్పడ్డాడని విమర్శించారు. నిందితునిపై పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు కింద కేసు నమోదుతోపాటు రౌడీషీట్ తెరవాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం చేయకుంటే దళిత, గిరిజన, ప్రజా సంఘాలను ఐక్యం చేసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.



ఘటనా స్థలిలో మృతదేహాలు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళలు మృతి

వార్త మెయిన్ పేజీలో

మున్సిపల్ స్కూల్స్ హెచ్‌ఎంలకు డిడిఒ అధికారాలు

పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావుకు ఉపాధ్యాయుల అభినందనలు

8లో

ముగ్గురు సచివాలయ అడ్మిన్‌లు సస్పెన్షన్

పలువురుకి షోకాజులు - గాంధీపార్కును సిద్ధం చేయాలని కమిషనర్ ఆదేశం

ప్రజాశక్తి-గుంటూరు



అధికారులతో మాట్లాడుతున్న నగర కమిషనర్

ఆస్తి పన్ను వసూలుకు సచివాలయాల వారీగా లక్ష్యానికి తగిన విధంగా విధులు నిర్వహించాలని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే అడ్మిన్ కార్యదర్శులపై కఠిన చర్యలు తప్పవని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. ఆస్తి పన్ను వసూలులో వెనుకబాటు, కేటాయించిన విధుల్లో నిర్లక్ష్యంగా ఉన్న ముగ్గురు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులను విధుల నుండి సస్పెండ్ చేస్తూ, మరో ముగ్గురు అడ్మిన్ కార్యదర్శులకు, రెవెన్యు ఇన్‌స్పెక్టర్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేస్తూ సోమవారం ఉత్తర్వులు ఇచ్చారు. వచ్చేనెల నాటికి ఆస్తి పన్ను నూరు శాతం వసూళ్లకు ప్రతి సచివాలయ పరిధిలో ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసినా కొందరు అడ్మిన్ కార్యదర్శులు విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటున్నారని పేర్కొన్నారు. హాజరు పట్టికలో హాజరు నమోదు చేసి, అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైన వారిని ఆకస్మిక తనిఖీల్లో గుర్తించామని, సదరు కార్యదర్శులు పన్ను వసూలు పనిలోనూ ఉండడం లేదని, యూనిఫారం ధరించడం లేదని పేర్కొన్నారు.

గాంధీపార్కును ప్రారంభానికి సిద్ధం చేయాలి

గాంధీ పార్క్ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, పెండింగ్ పనులనూ త్వరగా పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు. పార్క్ అభివృద్ధి పనులను, లక్ష్మీపురం మదర్ దెరిస్సా విగ్రహం వద్ద జంక్షన్ అభివృద్ధి, బస్టాండ్ వద్ద మహిళ కోసం ప్రత్యేకంగా పింక్ టాయ్‌లెట్ నిర్మాణంపై ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక, ట్రాఫిక్ పోలీస్, ఆర్‌టిసి అధికారులతో కలిసి సోమవారం పర్యటించారు. గాంధీపార్క్ ప్రధాన ప్రవేశ మార్గం ఆర్చి, ▶ 2లో

ముగ్గురు సచివాలయ అడ్మిన్‌లు సస్పెన్షన్

(మొదటి పేజీ తరువాయి)

టికెట్ కౌంటర్ రూమ్, ల్యాండ్ స్కేపింగ్, ఫిష్ ఎక్వేరియం మరమ్మతు, పెయింటింగ్, పాత మ్యుజియం మరమ్మతు, పెయింట్, డైనోసార్ పెయింట్, క్లాక్ టవర్ వంటి పనులు చివరి దశకు వచ్చాయని చెప్పారు. పిల్లల ఆటపరికరాలు రెండ్రోజుల్లో తీసుకురావాలన్నారు. పర్యటనలో ఎస్ఇ. భాస్కర్, సిటీ ప్లానర్ మూర్తి, డిప్యూటీ సిటి ప్లానర్ కోటయ్య, ఎంహెచ్ఓ డాక్టర్ భానుప్రకాష్, ఇఇలు సుందర్రామిరెడ్డి, కొండారెడ్డి, కోటేశ్వరరావు పాల్గొన్నారు.



హర్షవర్ధన్‌రాజును అభినందిస్తున్న కమిషనర్

రివర్‌క్రాస్ స్విమ్మింగ్‌లో హర్షవర్ధన్‌రాజు ప్రతిభ

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ చురుగ్గా పాల్గొనాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి అన్నారు. కృష్ణా రివర్‌క్రాస్ స్విమ్మింగ్‌లో తృతీయ బహుమతి పొందిన హర్షవర్ధన్‌రాజును కమిషనర్ జిఎంసి సమావేశ మందిరంలో అభినందించారు. జిఎంసి మున్సిపల్ స్టేడియంలో శిక్షణ పొందిన స్విమ్మర్ బి.హర్షవర్ధన్‌రాజు ఆదివారం కృష్ణానదిలో కృష్ణా ఆక్వా డెవిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కృష్ణా రివర్ క్రాస్ స్విమ్మింగ్ పోటీల్లో దుర్గ గుడి వద్ద నుండి గుంటూరు వైపు ఉన్న లోటస్ ఫుడ్‌సిటీ వరకు గల 1.5 కిలోమీటర్ల దూరాన్ని 16.34.37 నిమిషాల్లో ఈది తృతీయ స్థానం సాధించడం అభినందనీయమన్నారు. హర్షవర్ధన్ రాజుతోపాటు శిక్షకులు ఖాజా మొహిద్దీన్‌ను అభినందించారు.

మైనర్లకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మైనర్లకు వాహహాలను అప్పగించిన తల్లిదండ్రులకు, వాహనాలు నడుపుతున్న యువకులకు వెస్టు ట్రాఫిక్ సిఐ అక్కేశ్వరరావు ట్రాఫిక్ పోలీసు స్టేషన్ వద్ద సోమవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. మైనర్లు ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఈ విషయంలో తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని సిఐ హెచ్చరించారు. మైనర్లకు వాహనాలను ఇవ్వొద్దని కోరారు.



అంబేద్కర్, జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

మోసం చేసిన బిజెపి : ఎంఆర్‌పిఎస్

ప్రజాశక్తి -ప్రత్తిపాడు

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత కల్పించడంలో బిజెపి ప్రభుత్వం మోసం చేసిందని ఎమ్మార్పీఎస్ గుంటూరు జిల్లా కన్వీనర్ వేమూరి సుధీర్ మాదిగ ఆరోపించారు. ఈనెల 22వ తేదీ నుంచి పొన్నూరు నియోజకవర్గంలోని నిడుబ్రోలు నుండి ఆంధ్రప్రదేశ్ రాజధాని వరకు చేపట్టిన మాదిగల సంగ్రామ యాత్రలో ఆయన పాల్గొని మాట్లాడారు. సోమవారం పెద్ద గొట్టిపాడు నుండి పత్తిపాడు మండల కేంద్రంలోని అంబేద్కర్ బాబు జగజ్జీవన్ రావు విగ్రహాలకు నివాళులర్పించారు. మార్చి 15వ తేదీన రాజధాని ముట్టడి కార్యక్రమాన్నిజయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎంఎస్‌పి సీనియర్ నేత ఏటుకూరి విజయ్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ సాధించిన రిజర్వేషన్ ఫలాలు జనాభా ప్రాతిపదికన ఎవరి వాటా వాళ్లకు సమానంగా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎంఎస్‌పి నాయకులు టి.ఏసుపాదం మాదిగ, కె.అంకయ్య, సాంబయ్య, పి.దేవదానం, ప్రభాకర్‌పాల్గొన్నారు.

తహశీల్దార్‌ను సస్పెండ్ చేయాలని కలెక్టర్ వినతి

ప్రజాశక్తి-నరసరావుపేట

వీఆర్ఏ పై దాడి చేసిన సత్తెనపల్లి తహశీల్దార్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ క్రింద కేసు నమోదు చేయాలని బాధితులు సోమవారం పల్నాడు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా విఆర్ఏ సంఘ అధ్యక్షుడు షేక్ బందగి సాహెబ్,జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు, వీఆర్ఏల సంఘం గౌరవ అధ్యక్షులు రవిబాబు, సత్తెనపల్లి మండల కార్యదర్శి మహేష్ ,సత్తెనపల్లి డివిజన్ వీఆర్ఏల సంఘం గౌరవ అధ్యక్షులు హరిపోతురాజు, సత్తనపల్లి డివిజన్ అధ్యక్షులు సంజీవరావు , ప్రధాన కార్యదర్శి సుబ్బారావు , వీఆర్ఏల సంఘ సత్తనపల్లి మండలం అధ్యక్షులు రవి తదితరులు పాల్గొన్నారు. కులవివక్ష పోరాట సమితి పల్నాడు జిల్లా అధ్యక్షులు జి.రవిబాబు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయ నాయక్ మద్దతు తెలిపారు.



జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న బాధితులు

తిరుమల కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాలు



సదస్సులో మాట్లాడుతున్న విశ్రాంత ఇస్రో శాస్త్రవేత్త శివప్రసాద్

ప్రజాశక్తి-నరసరావుపేట

భారతదేశం అంతరిక్ష పరిశోధన రంగంలో అగ్రగామిగా ఎదగడానికి విక్రమ్ సారాభాయ్, అబ్దుల్ కలాం చేసిన కృషి ఎనలేనిదని విశ్రాంత ఇస్రో శాస్త్రవేత్త వై శివ ప్రసాద్ అన్నారు. మండలంలోని తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను మాజీ శాస్త్రవేత్త శివ ప్రసాద్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైవి నారాయణ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ సైన్స్ డే యొక్క ప్రాముఖ్యతను నోబెల్ బహుమతి గ్రహీత భారతదేశ సైన్స్ రంగంలో సర్‌సివి రామన్ తీసుకొచ్చిన సంస్కరణలను మార్పులను విద్యార్థులకు వివరించారు. వ్యవసాయ రంగంలో ఎరువుల దగ్గర నుండి ఆహార ఉత్పత్తిలో హరిత విప్లవానికి దారి తీసిన హైబ్రిడ్ వంగడాల రూపకల్పన సైన్స్ ఫలితమని చెప్పడానికి ఇది ఒక ఉదాహరణ అన్నారు. కళాశాల ఫౌండర్ ప్రిన్సిపల్ డాక్టర్ వైవి నారాయణ మాట్లాడుతూ నేటి యువత సైన్స్ రంగంలో నూతన ఆవిష్కరణ దిశగా అడుగులు వేయాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. విలువలతో కూడిన విద్యను అందించడంలో తిరుమల కళాశాల ఎప్పుడు ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిల్డ్రన్ స్పేస్ క్లబ్ ఆఫ్ ఇండియా ఫౌండర్ డాక్టర్ శాంతమూర్తి వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



పాఠకులకు ప్యాడ్స్ అందచేత

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు అరండల్‌పేటలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పాఠకుల సౌకర్యార్థం 35 రీడింగ్ ప్యాడ్స్‌ను విద్యార్థి ఎం.అనిల్ కుమార్ చైర్మన్ బత్తుల దేవానంద్‌కు సోమవారం అందచేశారు. గత కొంత కాలంగా నిత్యం గ్రంథాలయంకు వస్తున్న విద్యార్థి సహచర విద్యార్థుల ఇబ్బందులు చూసి వీటిని అందచేశారు. చైర్మన్ విద్యార్థి అనిల్‌కుమార్‌ను అభినందించారు. గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శి కందుల ఝాన్సి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

2 నుంచి గోరంట్లలో గుడారాల పండగ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు-అమరావతి రోడ్డులో గోరంట్ల వద్ద ఉన్న హోసన్నా మందిరంలో మార్చి2వ తేదీ నుంచి 5వతేదీ వరకు 46వ గుడారాల పండగ నిర్వహిస్తున్నట్లు బ్రదర్ అనిల్ తెలిపారు. సోమవారం సాయంత్రం ఆయన మందిరప్రాంగణంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ 46 ఏళ్ల క్రితం ఏసన్న హెూసన్నా మినిస్ట్రీస్‌ను ఏర్పాటు చేయటంతో పాటు గుడారాల పండుగను ప్రారంభించారని చెప్పారు. ఈ గుడారాల పండుగకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి పది లక్షల మంది ప్రజలు వస్తారని పేర్కొన్నారు. ఈ గుడారాల పండగకు వచ్చే వారి కోసం పలు సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఉచిత భోజనంతో పాటు అన్ని రకాల వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. గుడారాల పండగకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పగడ్బందీగా ఏర్పాట్లు చేస్తామన్నారు.

సిఎంకు సమస్యలతో స్వాగతం

(మొదటి పేజీ తరువాయి)

రైతులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. ఈ ఏడాది పసుపు దిగుబడి తగ్గింది. ధరలు పడిపోయాయి. ప్రస్తుతం క్వింటాళ్ కనిష్ట ధర రూ.4550 ఉండగా గరిష్ట ధర రూ. 5430 వరకు ఉంది. గతంలో ప్రభుత్వం రూ.6850కు కొనుగోలు చేసింది. కనీసం రూ.8 వేలకు కొనుగోలు చేస్తేగాని తప్ప నష్టాలను తప్పించుకోలేమని రైతులు చెబుతున్నారు. జిల్లాల విభజన తరువాత బీమా వర్తింప చేయడం లేదు. గతేడాది తుపాన్లు, అధిక వర్షాల వల్ల కాయకుళ్లుసోకి నష్టం వచ్చింది. 25 శాతం వరకు దిగుబడి తగ్గింది. మరోవైపు కనీసం 5 వేల ఎకరాలు సాగు ఉంటేనే బీమా వస్తుందని లేదంటే బీమా రాదని అధికారులు చెబుతున్నారు. డెల్టా ప్రాంతంలో 3864 ఎకరాల్లోనే సాగు కావడం వల్ల బీమా వర్తించడం లేదు. 3864 ఎకరాల్లో సాగు చేసిన పైరుకు బీమాను వర్తింపజేయాలని ఉద్యాన శాఖ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపినా సానుకూల స్పందన రాలేదు. పసుపు పంటకు విస్తీర్ణంతో సంబంధం లేకుండా ప్రతి రైతుకూ బీమా వర్తింప చేయాలని రైతులు కోరుతున్నారు.

కృష్ణాపశ్చిమ డెల్టాలో కాల్వలు ఆధునీకీకరణ పనులు అసంపూర్తిగా ఉన్నాయి. 2007లో చేపట్టిన పనులు పూర్తి నాణ్యతతో జరగలేదు. ఇప్పుడు కాల్వల్లో నీరు సరిగా పారుదల లేదు. తూడాకు, గుర్రపు డెక్క, డ్రెయినేజి సమస్యలు వెంటాడుతున్నాయి. డెల్టాలో కాల్వల మరమ్మతులు చేయాలని రైతులు కోరుతున్నారు. తెనాలి నియోజకవర్గంలో ప్రస్తుతం ప్రభుత్వ పరంగా ఒక్క జూనియర్ కళాశాల లేదు. ఎయిడెడ కళాశాలల విలీనం వల్ల రెండు కళాశాలలను ఎత్తివేశారు. దీంతో పేద,మధ్య తరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెనాలి జిల్లా ఆస్పత్రిలో వైద్య సేవలు అంతంతమాత్రంగా ఉంటున్నాయి. ప్రతి చిన్న సమస్యకు రోగులను గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి పంపడం పరిపాటైంది. ఈ అంశంపై మంత్రులు, జిల్లా కలెక్టర్ పలుమార్లు తెనాలి ఆస్పత్రి అధికారులను హెచ్చరించినా ప్రయోజనం లేదు.



ముస్తాబైన సభా వేదికపై ఎమ్మెల్యేతో పాటు జిల్లా యంత్రాంగం



హెలిప్యాడ్‌ను పరిశీలిస్తున్న అధికారులు



రోటేవేటర్‌ను పరిశీలిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్



సభావేదికకు చేరుకున్న పోలీసు బలగాలు

నేడు తెనాలికి ముఖ్యమంత్రి జగన్

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి, ఎమ్మెల్యే తలశిల రఘురాం, ఎమ్మెల్యే ఎ.శివకుమార్ సోమవారం పరిశీలించారు. బహిరంగ సభావేదిక, సభా ప్రాంగణంలో వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్, గ్యాలరీ ఏర్పాట్లను పరిశీలించి, పగడ్బందీ ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. సభా ప్రాంగణానికి చేరుకున్న పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ విధులు కేటాయించారు. రోప్ పార్టీ బృందం హెలిప్యాడ్ నుంచి సభా వేదికకు ట్రయల్ రన్ నిర్వహించింది. పరిశీలనలో అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.వెంకటశివరామిరెడ్డి, జాయింట్ కలెక్టర్ రాజకుమారి, సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, ఐసిడిఎస్ పీడీ మనోరంజని తదితరులున్నారు.

ఇదిలా ఉండగా ఏర్పాట్లను జెడ్‌పి చైర్‌పర్సన్ హెనీక్రిస్టినా పరిశీలించారు. రైతుల వ్యవసాయ పరికరాల నిమిత్తం ఏర్పాటు చేస్తున్న స్టాల్స్, సభావేదిక ముందున్న గ్యాలరీని సందర్శించారు. ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ రాజకుమారితో మాట్లాడారు. పరిశీలనలో జెడ్పీ సీఈవో మోహనరావు, ఎంపిపి చెన్నబోయిన శ్రీనివాసరావు, ఎంపిడిఒ ఎల్.విజయాలక్ష్మణ్, తహశీల్దార్ కె.రవిబాబు, వైసిపి నాయకులు అరిగ చంద్రశేఖరరెడ్డి, అవుతు నగేశ్వరరెడ్డి తదితరులున్నారు.

సాతులూరి రాజారావుకు నివాళి


మాట్లాడుతున్న పి.సుబ్బారావు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక తూర్పు మాలపల్లెల 12వ వార్డులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పార్కులో సోమవారం సాతులూరి రాజారావు సంస్మరణ సభ జరిగింది. సభకు లూథర్ అధ్యక్షత వహించారు. సిపిఎం సీనియర్ నాయకులు పి.సుబ్బారావు, బొల్లు శంకరరావు, పట్టణ కమిటీ కార్యదర్శి పేరు వెంక టేశ్వర్లు, నాయకులు అభి మానులు సాతులూరు రాజారావు చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో పి.సుబ్బారావు మాట్లాడుతూ రాజారావు గురించి సైకిల్ షాప్ మేస్త్రిగావృత్తి చేసుకుంటూ సమాజంలో జరిగే అనేక ఉద్యమాల్లో, కార్యక్రమాల్లో పాల్గొంటూ వ్యక్తి అన్నారు. ఈయన 1975 లో పార్టీ సభ్యుడుగా వచ్చి చివరిదాకా పనిచేశా రన్నారు. బొల్లు శంకరరావు మాట్లాడుతూ అంజయ్య, నారాయణ,మల్ల య్య,ముసలయ్య లాంటి వారే కాక తూర్పు మాలపల్లి లో ఉన్న అనేకమంది కార్మి కులు ఆనాడు పొగాకు కంపెనీ ఉద్యమాల్లో పాల్గొని పార్టీ అభి మానులుగా ఉన్నారన్నారు.

అనంతరం పేరుబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1975లో పార్టీ సభ్యులుగా వ్యవసాయ కార్మిక సంఘంలో సభ్యులుగా వ్యవసాయ కార్మిక సమస్యల పైన రైతాంగ సంస్థల పైన కార్మికుల సంస్థ పైన ప్రజాసంస్థలపైన నిరంతరం అనేకు ఉద్యమంలో పాల్గొన్న రాజారావు చివరిదాకా ప్రజలందరూ సుఖపడే రాజ్యం రావాలని కోరుకొని పని చేశారన్నారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజల సమీకరించి ఉద్యమాల్లో పాల్గొన్నారన్నారు. ఆయన ఆశయాన్ని ముందు తెలుసుకోవడం మనందరం బాధ్యత అన్నారు. వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటదని తెలియజేశారు.

టిడిపి కార్యకర్తలకు జూలకంటి పరామర్శ

ప్రజాశక్తి-నరసరావుపేట

వైసిపి వర్గీయుల దాడిలో గాయపడి నరసరావుపేట ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కారంపూడి టిడిపి బీసీ సెల్ నాయకుడు గోరంట్ల నాగేశ్వరరావును మాచర్ల నియోజకవర్గ టీడీపీ భాద్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి సోమవారం పరామ ర్శించారు. ఈ సందర్భంగా జూలకంటి బ్రహ్మారెడ్డి మాటా ్లడుతూ సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే వైసిపి నాయకులు దారుణంగా దాడులు చేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మాచర్ల లో పిన్నెల్లి సోదరుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని పద్ధతి మార్చుకోకుంటే మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. కనిపించిన ప్రతి భూమికి దొంగ డాక్యుమెంట్లు పుట్టించి పిన్నెల్లి సోదరులు వాటిని దొడ్డి దారిన స్వాధీనం చేసుకుంటున్నారని పిన్నెల్లి సోదరుల కనుసన్నల్లో మాచర్లలో మద్యం,గంజాయికి కేరాఫ్ అడ్రస్ గా మారిందని ఆరోపించారు. నరసరావుపేట నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో పోలీసుల సమక్షంలో వైసీపీ శ్రేణులు దాడులు చేయడం సభ్యసమాజానికి సిగ్గు చేటన్నారు. పోలీస్ స్టేషన్లని కూడా వైసీపీ నేతలకి అప్పగించారా అంటూ ప్రశ్నించారు. టిడిపి కార్యకర్తలపై దాడులు చేసి తిరిగి టిడిపి కార్యకర్తలపైనే హత్యాయత్నం కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. వైసిపి నేతలు టీడిపి నేతలపై దాడులకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు.


'ఇదేం కర్మ'లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వైవిఆంజనేయులు

'అధికార పార్టీ అరాచకాలను ఎదుర్కోండి'

దీపాలదిన్నెపాలెంలో వైవి ఆంజనేయులు ప్రచారం

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గెలుపును ఎవరు ఆపలేరని మాజీ ఎమ్మెల్యే వైవీ ఆంజనేయులు ధీమా వ్యక్తం చేశారు. సత్తెనపల్లి మండలం దీపాలదిన్నెపాలెంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వైవి ఆంజ నేయులు మాట్లాడుతూ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ వైసిపి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు,ఇబ్బందులను వివరించారు. ప్రజా సమస్యలు తెలుసు కున్నారు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రాలే మనే విషయం వైసిపికు అర్థమైందని, అందుకే టిడిపి కార్యా లయాలు, వాహనాలను తగులబెడుతూ నాయకులపై తప్పుడు కేసులతో బెదిరించి భయపెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. అధికార పార్టీ అరాచకాలను సమిష్టిగా ఎదుర్కోవాలని నాయ కులకు సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి చౌట శ్రీనివాసరావు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ సాంబయ్య , మం డల పార్టీ అధ్యక్షులు ఆళ్ల అమరేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి హుండీ ఆదాయం లెక్కింపు



ప్రజాశక్తి - దుర్గి

మండల పరిధిలోని అడిగొప్పల శివారు నిదానంపాడు అగ్రహారంలోని శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి హుండీ కానుకలను లెక్కించగా రూ 36,11,529 /-ఆదాయము వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు తెలిపారు. 77 రోజుల పాటు భక్తులు అమ్మవారిని దర్శించుకుని కానుకలు, మొక్కుబడులు హుండీల్లో సమర్పించుకున్నారు. సోమవారం ఆలయ ముఖమండపంలో ఆశాఖ, ఇనిస్పెక్షన్ అధికారి, కారంపూడి గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వహణాధికారి కృష్ణంరాజు ఆధ్వర్యంలో హుండీల లెక్కింపు చేపట్టారు.హుండీ లెక్కింపులో ఆలయ అధికారులు మరియు చైతన్య గోదావరి బ్యాంక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



నాగిరెడ్డిపల్లె హైస్కూల్లో సైన్స్ డే

ప్రజాశక్తి-నూజెండ్ల

మండలంలోని పాత నాగిరెడ్డిపల్లె హై స్కూల్లో సైన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎపి వర్కింగ్ చైర్మన్ దూలం మునిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైస్కూల్లో సైన్స్ డే సందర్భంగా విద్యార్థినీ విద్యార్థుల నూతన ఆలోచనలు ప్రయోగాత్మకంగా ఒక కార్యరూపం దాల్చటానికి, అవసరమైన పరికరాలను సమకూర్చేకునేందుకు ఈ కౌన్సిల్ ద్వారా, జయంఆర్ ట్రస్ట్ తరపున స్కూల్ విద్యార్థుల కొత్త ఆలోచనలకు సపోర్టుగా ఆర్థిక సహాయం అందించడానికి ముందుకు రావడం జరిగిందని తెలిపారు.కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయుడు యుగంధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు



కోడిపందేల స్థావరాలపై దాడి

ఐదుగురు జూదరులు అరెస్టు - 8 బైకులు స్వాధీనం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని గుండిమెడ గ్రామంలో సోమవారం తాడేపల్లి పోలీసులు కోడిపందాల స్థావరాలపై దాడి చేసి ఐదుగురిని అదుపులో తీసుకున్నారు. గ్రామంలో కోడిపందాలు నిర్వహిస్తున్నారని సమాచారం రావడంతో ఎస్సై నారాయణతో కలిసి, గుండి మెడ గ్రామంలోని డొంక రోడ్డు లో రెండు వైపులా నుంచి దాడి చేశామని, తాడేపల్లి స్టేషన్ ఎస్సై రమేష్ తెలిపారు. వారి వద్ద ఉన్న ఎనిమిది ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.



సమయపాలన పాటించాలి

ప్రజాశక్తి- పెదకూరపాడు

అంగన్వాడి కార్యకర్తలు స్కూలు నిర్వహణలో సమయపాలన పాటించాలని తాళ్లూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ స్వర్ణ కుమారి అన్నారు. ప్రాజెక్టు కార్యాలయంలో సోమవారం పెదపాలెం సెక్టర్ సమావేశం జరిగింది. ఆమె మాట్లాడుతూ చిన్నారులకు, బాలింతలకు, గర్భిణీలకు అందించవలసిన పౌష్టికాహారాన్ని సక్రంగా అందిం చాలన్నారు. రికార్డులు ఎప్పటికప్పుడు ఆధునికరించాలన్నారు. ఈ సమావేశంలో సూపర్వైజర్లు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	1,30,452
మిర్చి ఎగుమతి	1,23,451
మిర్చి నిల్వ	87,611

మిర్చి ధరలు

	రూపాయలలో
334	9,000 - 21,500
నెం.5	10,500 - 21,500
273	8,500 - 21,000
341	9,000 - 22,000
4884	13,500 - 19,000
సూపర్ 10	18,100 - 19,900
నాన్ ఎసి	
తేజ	8,000 - 22,000
బడిగి	9,000 - 26,000
దేవనూరు డీలక్స్	10,000 - 22,000
తాలుకాయలు	5,500 - 13,000

కుటుంబాల నుండే వేధింపులు, బెదిరింపులు..

- 'పల్నాడు జిల్లా పోలీస్ 'స్పందన'లో ఫిర్యాదుల వెల్లువ
- సకాలంలో పరిష్కరించాలని ఎస్పీ రవిశంకర్‌రెడ్డి ఆదేశం



అర్జీదారులతో మాట్లాడుతున్న ఎస్పీ వై.రవి శంకర్ రెడ్డి, ఎఎస్‌పి బిందుమాధవ్

ప్రజాశక్తి-నరసరావుపేట

స్పందన ఫిర్యాదులు సకాలంలో పరిష్కరించి స్పందన కార్యక్రమం పట్ల పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసం పెం పొందించాలని జిల్లా ఎస్పీ వై.రవి శంకర్ రెడ్డి పోలీసులు ఉన్నతాధికారులను ఆదేశించారు. సోమవారం పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రతి ఫిర్యాదు దారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి,నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరి ష్కరించడానికి కృషి చేయాలని సిబ్బందిని ఆదేశించామన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) జి. బిందుమాధవ్,దిశా డిఎస్పీ యు. రవిచంద్ర,గురజాల డిఎస్పీ జయరాం ప్రసాద్,నరసరావుపేట డిఎస్పీ విజయభాస్కరరావు,సిఐ సుభాషిణి, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

తల్లితో ప్రాణహాని ఉంది

యడ్లపాడు మండలం సొలసకు చెందిన ఎం. శ్రీనివాస్‌రెడ్డి సైబర్ బాధి తుల బారినపడి రూ.30 వేలు పోగొట్టు కున్నానని ఫిర్యాదు చేశారు. నరసరావు పేటకు చెందిన యువతి (మేజర్)తో సహ జీవనం చేస్తున్నానని ఈ నేపథ్యంలో తన తల్లితో ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలని న్యాయవాదితో వచ్చి ఫిర్యాదు చేశారు.

ఆస్తి కోసం చంపుతామంటున్నారు



తనఖాలో ఉన్న ఆస్తికి సంబంధించిన అప్పులతో సంబంధం లేకుండా తమ వాటా ఆస్తిని రాయాలని లేక పోతే చంపేసానంటూ తమ పెద్ద కుమార్తె కొత్త మంగమ్మ, ఆమె కుమార్తెలు, అల్లుళ్లు వేధిస్తున్నారని రాజుపాలెం మండలం ఇనిమెట్లకు చెందిన కొత్తమాసు తిరు పతమ్మ ఫిర్యాదు చేశారు.గత మంగళవారం తనపై దాడి చేశారని చెప్పారు. పిడుగురాళ్లలో తన కుటుంబానికి చెందిన స్థలం తాకట్టులో ఉందని, అప్పులు ఉన్నాయని అది అమ్మి అప్పులు తీర్చి మిగిలింది తన వాటాకు వచ్చినంత ఇస్తానంటే కాదని దాడి చేశారని, న్యాయం చేయాలని కోరింది. తనకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు కలిగాక భర్త మృతి చెందాడని, అనారోగ్యంతో పెళ్లి కాకముందే కుమారులు చనిపోయారని తెలిపింది. చిన్న కుమార్తె వద్ద ఉంటు న్నానని, ఆమె కూడా మరణించడంతో మనమరాలు సంరక్షణలో ఉన్నట్లు చెప్పింది.

కుమార్తె జాడ కనిపెట్టండి



తమ కుమార్తె జాడ కనిపెట్టి తమ వద్దకు చేర్చాలని అమ రావతికి చెందిన మస్తాన్ బి, చిన్న దర్యావలి దంప తులు ఫిర్యాదు చేశారు. తమకు ముగ్గురు కుమా ర్తెలు కాగా, ఇద్దరికి వివాహం చేశా మని చెప్పారు.చిన్న కుమార్తె 2020లో చేబ్రోలు లోని ఒక కళాశాలలో బిఫార్మసీ చదివేదని చెప్పింది. హైదరాబాదులోని ఓ షాపింగ్ మాల్‌లో తన రెండవ కుమార్తె ఉద్యోగం చేస్తుందని, ఆమె ద్వారా హైదరాబాద్ కు చెందిన 52 ఏళ్ల వయసు గల ప్రతాప్ తన చిన్న కుమార్తెకు పరిచయ మవడం, లోబరచుకుని,మత్తు పదార్థాలను అల వాటు చేశాడని చెప్పింది.ఆమెను మంద లించి ఇంటికి తీసుకువచ్చినప్పటికీ మళ్ళీ అతని దగ్గరికే వెళ్లిపోయిందని, తమకు న్యాయం చేయాలని పేర్కొంది.

ఆస్తిలో వాటా కోసం బెదిరింపులు



తన భర్త అన్న కుమారుడు సాల్మన్ రాజు తమ ఆస్తిలో తనకు వాటా కోసం చంపేస్తానని బెదిరిస్తున్నా డని చిలకలూరి పేట పట్ట ణం తూర్పు మాలపల్లె అంబేద్కర్ కాలనీకి చెందిన 86 ఏళ్లవృద్ధురాలు కె.మరియమ్మ తన కుమార్తెల సాయంతో వచ్చి ఎస్పీకి ఫిర్యాదు చేశారు. భర్త చని పోతూ ఆస్తిని తన పేరిట వీలునామా రాశారని, 'నా తద నంతరం నా కుమా రుడు, ఇద్దరు కుమా ర్తెలకు చెందేలా తాను వీలునామా రాశా నని తెలిపింది.తనకు వాటా ఇవ్వక పోతే ఆస్తి మొత్తం కబ్జా చేస్తా నని బెదిరింపులకు పాల్ప డుతున్నాడని ఫిర్యాదులో పేర్కొంది.

చిన్నాన్నలతో ప్రాణహాని



తమ స్థలాన్ని, తన తల్లి నివసిస్తున్న ఇంటిని కాజేయాలని తన చిన్నాన్నలు కుట్రలు పన్నుతున్నారని, వారి నుంచి తమకు ప్రాణహాని ఉందని మేడికొండూరుకు చెందిన శివ పార్వతి తన భర్త కోటేశ్వరరావుతో కలిసి ఎస్పీకి ఫిర్యాదు చేశారు.తన తల్లి వెంకాయమ్మకు తనకు ప్రాణ హాని ఉందని బాబాయిల నుండి రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. 'పెదకూరపాడు మండలం ముసాపురానికి చెందిన నా తండ్రి పేరు దాసరి వెంకట కృష్ణారావు. నేను ఏకైక వారసురాలిని. నాకు పసుపు కుంకుమ కింద 15 సెంట్ల స్థలాన్ని నా పేరిట రిజిస్ట్రేషన్ చేశారు. రెండేళ్ల క్రితం అనారోగ్యంతో చనిపోయారు.మా చిన్నా న్నలు బాజి, హనుమంతరావు, సాంబయ్య, అప్పారావులు కుట్రలు పన్ని తన తల్లిని వేధిస్తున్నారు' అని చెప్పారు.

డబ్బు ఇవ్వకుండా వేధింపులు



నరసరావుపేట పట్టణానికి చెందిన కంరాతి సాంబయ్య, తనకు చెందిన ఇల్లు తాకట్టు పెట్టి విడతల వారీగా రూ.7 లక్షల వరకు డబ్బులు తీసుకుని, తిరిగి ఇవ్వ ని అడిగితే తనపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారని పట్టణంలోని పనస తోటకు చెందిన తులం నాగలక్ష్మి ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఇటీవల అనారోగ్యంతో భర్త మృతి చెందాడని తాను కూడా అనారోగ్యంతో ఉన్నానని తన డబ్బులు తనకు ఇప్పించాలని ఎస్పీని వేడుకున్నారు. డబ్బులు అడిగినందుకు సాంబయ్య భార్య లక్ష్మి కత్తి తీసుకొని తనను పొడి చేందుకు యత్నిం చిందని, సాంబయ్య కుమారులు నాగే శ్వరరావు, రామారావు కూడా వేధింపులకు పాల్పడుతున్నారని ఫిర్యాదులో పేర్కొంది.

అదనపు కట్నం కోసం వేధింపులు



కట్నం వద్దని చెప్పి తనను రెండో వివాహం చేసుకుని, ఆ తర్వాత కొన్ని రోజులకే తనను వేధింపులపాలు చేశారని నకరి కల్లు మండలం కుంకలగుంట కు చెందిన నీలకూరు సావిత్రి తన భర్త, అతని కుటుంబ సభ్యులపై ఫిర్యాదు చేశారు. కట్నం కోసం వేధిస్తుంటే.. కూలి పనులు చేసుకుని జీవనం సాగించే తన తల్లి దండ్రులు రూ.2 లక్షలు ఇచ్చారని చెప్పింది. తమకు ఇద్దరు పిల్లలు పుట్టాక ఇప్పుడు మళ్ళీ అదనపు కట్నం కోసం ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం మండలం వాదంపల్లికి చెందిన తన భర్త, అత్త మామలు, ఆడపడుచులు అందరూ వేధించారని చెప్పింది. వేధింపులు తాళలేక మొదటి భార్య వెళ్లిపోయిందని ఈ విషయం తమకు ఆలస్యంగా తెలిసిందని తెలిపారు. ఏడాదిన్నరగా తాను తల్లి దండ్రుల వద్ద ఉంటున్నానని, తనకు న్యాయం చేయాలని తన ఇద్దరి పిల్లలితో వచ్చి ఆమె ఫిర్యాదు చేశారు.

నీటి సమస్యపై ప్రశ్నిస్తే చంపుతారట



గ్రామంలో నెల కొన్న నీటి సమస్యను పరిష్కరించాలని ప్రశ్నించి నందుకు ఎంపిపి రాములు కుమారుడు గుర వయ్య చంపేస్తానని బెది రిస్తున్నా డని బొల్లాపల్లి మండలం గండి గనమలకు చెందిన వి.శ్రీనునాయక్ ఫిర్యాదు చేశారు. తన వర్గానికి చెందిన కొంతమంది వ్యక్తులను ఇంటి మీదకి దాడికి పంపించారని ఈ నేపథ్యంలో తాను భయపడి గ్రామానికి వెళ్లకుండా స్నేహితుల వద్ద తల దాచుకుంటున్నానని, రక్షణ కల్పించాలని ఎస్పీని వేడుకున్నారు. తమ గ్రామంలో వైసిపికి చెందిన రెండు వర్గాలు ఉన్నాయని, తాను మరొక వర్గానికి చెందిన వాడిననే నెపంతో ఎంపిపి కుమారుడు తనపై కక్ష పూరి తంగా వ్యవహరిస్తున్నా డని ఫిర్యాదులో తెలిపారు.



కలెక్టర్ 'స్పందన'కు 145 ఫిర్యాదులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

స్పందనలో ప్రజల నుండి వస్తున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ (స్పందన) కార్యక్రమం నిర్వ హించగా కలెక్టర్, జెసిలు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా 145 అర్జీలు ప్రజల నుండి స్వీకరించి ఆ ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ శివశంకర్ లోతేటి, జెసి శ్యాంప్రసాద్, డిఆర్ఓ వినాయకంలు సంబంధిత అధికారులను ఆదేశించారు. స్పందనలో ఆర్జీలను ఇచ్చేందుకు వచ్చిన ప్రజలకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తరపున నరసరావు పేటకు చెందిన జూలకంటి విజయ సారధి దంపతులు సహకారంతో సుమారు 250 మందికి ఉచిత అన్నదానం నిర్వహించారు. అన్నదానం చేసిన దాతలను జిల్లా కలెక్టరేట్ ద్వారా ఘనంగా సత్కరించారు.

ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీపై చర్యలకు ఆదేశం

అమాయక ప్రజలకు డబ్బు ఆశ చూపి మోసం చేస్తున్న ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలపై చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్ తెలిపారు.'స్పందన' ప్రజా ఫిర్యాదుల కార్యక్రమానికి పిడుగురాళ్ల కు చెందిన ఉప్పుతల నాగేంద్రం అనే మహిళ తాను ప్రతినెలా ఓ ప్రైవేటు కంపెనీలో కొంత డబ్బులు దాచుకొంటే కంపెనీ ప్రతినిధులు డబ్బులు నగదు రూపంలో తీసుకొని వాటికి సమయం పూర్తయ్యాక డబ్బులు తిరిగి ఇచ్చే సమయంలో కంపెనీ ఎత్తివేశారని,తాను మోసపోయానని తన డబ్బులు తిరిగి ఇప్పించాలని కోరుతూ జాయింట్ కలెక్టర్‌ను ఆశ్రయించారు. దీనిపై తక్షణం విచారణ జరిపించాలని లీడ్ బ్యాంకు అధికారినిఆదేశించారు. బాధ్యులైన వారిపై చేర్యలను తీసుకుంటామని చెప్పారు. పల్నాడు జిల్లాలో పేదలకు రెట్టింపు డబ్బులు ఇస్తామని నమ్మ బలికి కొద్ది మొత్తంలో నెలనెలా డబ్బు దాచుకోవాలని చెప్పి మోసాలకు పాల్పడుతున్న కొన్ని ప్రైవేటు కంపెనీల మాయ మాటలను నమ్మి మోసపోవద్దని జాయింట్ కలెక్టర్ సూచించారు. ప్రభుత్వరంగ బ్యాంకులు, అన్ని అనుమతులు ఉన్న కంపెనీలలో డబ్బు దాచుకోవచ్చునని చెప్పారు. ఆర్థికపం ్మైన అంశాల విషయంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

నవోదయం కింద మినీక్రేన్ అందజేత



గత సంవత్సరం అక్టోబర్ 14న జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని స్పందన హాలులో నిర్వహించిన నవోదయం కార్యక్రమంలో బెల్లంకొండ మండల వాసి దుగ్గి వంశీకృష్ణ స్వయం ఉపాధి నిమిత్తం జగనన్న బడుగు వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకున్నాడు. సదరు లబ్ధిదారునకు బెల్లం కొండ చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ సౌజన్యంతో రూ.16 లక్షల విలువగల డగ్గర్ కంపెనీ క్రేన్ మంజూరైంది. అం దులో లబ్ధిదారు వాటా 15శాతం ఉండగా 45 శాతం సబ్సిడి. సోమవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలోని ప్రాంగణంలో స్వయంగా వాహనాన్ని నడిపిన కలెక్టర్ శివశంకర్, లబ్ధిదారుడుకి వాహన తాళాలు అందజేశారు. వాహనం వివరాలు, పనితీరు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బాలు నాయక్, ఓబుల నాయుడు, సంజీవరావు పాల్గొన్నారు.

కరాటేలో సత్తెనపల్లి విద్యార్థులకు పతకాలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో సత్తెనపల్లికి చెందిన షికోకాయ్ షిటోరియో కరాటే స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్స్ సాధించారు. ఈ మేరకు మాస్టర్స్ అనుముల రాంబాబు, రామయ్యలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రకాశం జిల్లా ఒంగోలులో జరిగిన కరాటే ఇంటర్ స్టేట్ చాంపియన్ షిప్ టోర్నమెంట్ ఆదివారం జరిగింది. ఈ పోటీలకు తమ స్కూల్ నుండి 19 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. 8 -14 ఏళ్ల వయసు లోపు బాల బాలికలు ఈ పోటీల్లో పాల్గొన్నారు. కటా విభాగంలో విద్యార్థినీ, విద్యార్థులు 19 మంది విజయఢంకా మోగించారు. కట విభా గంలో బి.తేజస్విని అనే విద్యార్థి ఓపెన్ గ్రాండ్ ఛాంపియన్‌గా నిలిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలియజేశారు. విజేతల వివరాలు...

వ్యక్తిగత బాలికల 'కటా' విభాగం: బి.తేజశ్వి (గోల్డ్), ఓపెన్ గ్రాండ్ ఛాంపియన్, బి.నైష్టవి (గోల్డ్), జి.టి.జస్విత (సిల్వర్),జ. కౌశల్య (బ్రాంజ్).

వ్యక్తిగత బాలుర 'కటా' విభాగం: పి.ఎసన్.ఎన్.చరశణ్ (గోల్డ్),కె. శివసందీవ్ (గోల్డ్),యం.వి.బాలాజీ (గోల్డ్), ఎ.కార్తికేయ (గోల్డ్),ఎ.ధనుంజర్-(గోల్ట్), ఎన్.హేమంత్ (గోల్డ్), సి.హెచ్.జశ్వంత్ (సిల్వర్), టి.వి.కార్తీకరెడ్డి (బ్రాంజ్), ఎల్.కిరీట్ (బ్రౌంజ్), సాయిరాం మణికంఠ (బ్రాంజ్), పి.ఎన్.వి. సుకేత్ (బ్రాంజ్), ఎల్.గేష్టు (బ్రాంజ్),షణ్ముక సాయిరెడ్డి (సిల్వర్), డి.యం.ఎన్ రామ బ్రహ్మాచారీ (బ్రాంజ్), పవి కార్తి కేయ (బ్రాంజ్)



మెడల్స్ సాధించిన కరాటే విద్యార్థులు


అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి


స్పందన అర్జీని చూపుతున్న పెదనందిపాడు మండలం అన్నపర్రు గ్రామస్తులు

స్పందన అర్జీలను తక్షణమే పరిష్కరించాలి : కలెక్టర్

కలెక్టర్ స్పందనకు 137 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, డిఆర్ఒ కె.చంద్రశేఖర్‌రావు, కలెక్టరేట్ ఏవో పూర్ణచంద్రరావు జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ స్పందనలో 137 అర్జీలు అందాయి. ఆయా అర్జీలను సంబంధిత అధికారులకు అందజేసి, తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. అర్జీలు స్వీకరించిన వారిలో ఐసీడీఎస్ పీడీ మనోరంజని, డీఎసఓ పద్మశ్రీ, డిపిఓ కేశవరెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజరు ఈదర రాంబాబు, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గుంటూరు ఛానల్ డిజైన్‌తో మా గ్రామానికి ముప్పు

గుంటూరు ఛానల్ పొడిగింపునకు నిర్ణయించిన డిజైన్ వల్ల పెదనందిపాడు మండలం, అన్నపర్రు గ్రామానికి వరద ప్రమాదం ఉంటుందని, కావున డిజైన్ మార్చాలని గ్రామ ప్రజలు స్పందనలో అర్జీ అందజేశారు. పశ్చిమ దిక్కు నుండి ఉత్తరానికి గ్రామానికి అనుకొని నక్కవాగు ప్రవహిస్తుందని, ప్రతి ఏటా వర్షాకాలంలో వరద నీటి వల్ల గ్రామం, పంట పొలాలు నీట మునుగుతున్నాయన్నారు. ప్రస్తుతం గుంటూరు చానల్ ఉత్తరం నుండి దక్షిణంగా డిజైన్ చేయటం వల్ల గ్రామానికి ఆనుకొని ఉన్న నక్కవాగు నీరు, పై నుండి వచ్చే వర్షపునీరు కట్టవద్ద నిలిచి, గ్రామంలోకి వస్తుందన్నారు. భారీ చెరువులైన చాకలి చెరువు, మంచినీటి చెరువులు కూడా మునిగి గ్రామంలోకి నీరు వస్తుందన్నారు. దీనిపై పలుమార్లు అర్జీలు ఇచ్చిన నేపథ్యంలో ఇరిగేషన్ అధికారులు వచ్చి తమ అభ్యంతరాన్ని పరిశీలించి, ముంపు ప్రమాదం ఉందని గుర్తించారన్నారు. కావున గుంటూరు ఛానల్ డిజైన్ మార్పు చేయాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో జి.వీరారెడ్డి, గ్రామ ప్రజలు ఉన్నారు.

రుణాల లబ్ధిదారుల జాబితా ఇవ్వాలి

2017-18లో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎన్ఎస్‌కెఎఫ్‌డిసి కింద రుణాలు మంజూరైన లబ్దిదారుల జాబితా ఇవ్వాలని లబ్దిదారులు కొందరు స్పందనలో అర్జీ అందచేశారు. సదరు కార్యాలయ అధికారులు ఎన్నిసార్లు అడిగినా జాబితా ఇవ్వట్లేదని ఫిర్యాదు చేశారు. అప్పటి ఆర్థిక సంవత్సరంలో రుణాలు మంజూరైన వారిలో కొంత మందికే రుణాలు విడుదల చేశారని, మిగిలిన వారు ఎన్నిసార్లు అడిగినా జాప్యం చేస్తున్నారన్నారు. దీనిపై పలుమార్లు వినతులు ఇచ్చి కోర్టును ఆశ్రయించామని, కోర్టులో దాఖలు చేయటానికి రుణాలు మంజూరు లేఖ అడుగుతుంటే ఎస్సీ కార్పొరేషన్ అధికారులు ఇవ్వట్లేదని తెలిపారు. గతంలో స్పందనలో ఫిర్యాదు ఇచ్చిన సందర్భంగాలో జిల్లా ఉన్నతాధికారులు ఆదేశించినా జాబితా ఇవ్వకపోగా, రావెల చంద్రశేఖర్ అనే వ్యక్తి ఉన్నాయి, తీసుకోమని చెప్పారన్నారు. చంద్రశేఖర్‌ను అడిగితే రూ.20వేలు అడుతున్నారన్నారు. కావున తమకు న్యాయం చేయాలని కోరారు.అర్జీ ఇచ్చిన వారిలో ఎం.మంజువాణి, జె.విజయ్‌కుమార్, యం.చంద్రశేఖర్ తదితరులున్నారు.


స్పందనలో అర్జీ చూపుతున్న లబ్దిదారులు



సమావేశంలో మాట్లాడుతున్న ఆళ్ల ఆయోధ్య రామిరెడ్డి

రైతులకు అండగా నిలవడమే లక్ష్యం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

రైతన్నకు అండగా నిలవాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని అందులో భాగంగానే పైరు నాటిన నుంచి పంట కోతలతో పాటు ధాన్యాన్ని గిట్టుబాటు ధరలకు అమ్మే వరకు వైసిపి ప్రభుత్వం దన్నుగా నిలుస్తోందని పార్టీ ఎంపీ ఆళ్ల ఆయోధ్య రామిరెడ్డి, పార్టీ రీజినల్ కో-అర్డినేటర్ మర్రి రాజశేఖర్ తెలిపారు. ఎమ్మెల్యేలు కిలారి రోశయ్య, మేకతోటి సుచరిత, ముస్తఫాతో కలిసి వారు సోమవారం స్థానిక బృందావన్ గార్డెన్స్ వైసిపి కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రైతు భరోసా కేంద్రాల విత్తనాల సరఫరా నుంచి ఉత్పత్తుల కొనుగోలు వరకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో రైతులకు అందిస్తున్న తోడ్పాటుపై దేశ వ్యాప్తంగా ప్రచారం జరుగుతుందని అయోధ్యరామిరెడ్డి, మర్రి రాజశేఖర్ తెలిపారు. రైతులకు పెట్టుబడి సాయంగా ఏటా రూ.13,500 ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ-క్రాపింగ్ నమోదు చేసుకున్న ప్రతి రైతుకు పంట నష్టపరిహారం అందుంతుందని భరోసా ఇచ్చారు. గుంటూరు జిల్లాలో రైతులకు రూ.868 కోట్లను 1,73,718 మంది రైతులకు వైఎస్సార్ రైతు భరోసా పథకంలో సాయం లభించిందని ఎమ్మెల్యే కిలారు రోశయ్య వివరంచారు. మీడియా సమావేశంలో తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్, డిప్యూటీ మేయర్లు డైమండ్ బాబు, షజీలా తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే చర్యలు తప్పవు

గుంటూరు కమిషనర్ - జిఎంసి స్పందనకు 56 ఫిర్యాదులు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజల నుండి సమస్యలపై అందే ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని, పరిష్కారంలో నిర్లక్ష్యంగా ఉండే అధికారులు, సచివాలయ కార్యదర్శులపై శాఖాపరమైన చర్యలు తప్పవని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ కాన్ఫరెన్స్ హాల్లో స్పందన నిర్వహించారు. ఈ స్పందనలో పట్టణ ప్రణాళిక విభాగం 17, ఇంజినీరింగ్ విభాగం 16, ప్రజారోగ్య విభాగం 8, రెవెన్యూ విభాగం 11, ఉపా సెల్ విభాగం కి సంబధించి 1, అకౌంట్స్ విభాగం సంబంధించి 3 ఫిర్యాదులు మొత్తం 56 ఫిర్యాదులు అందాయి. ఆయా ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ పి.రోజా, డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, ఎస్.ఈ భాస్కర్, డిప్యూటీ సిటిప్లానర్ కోటయ్య, ఎం.హెచ్.ఓ. డాక్టర్ భాను ప్రకాష్, మేనేజర్ శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కమిషనర్ కీర్తి చేకూరి

విశ్వ కదలికలపై పరిశోధనే భౌతికశాస్త్ర లక్ష్యం

ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ పట్టేటి

ప్రజాశక్తి -ఎఎన్‌యు

భౌతికశాస్త్రం అనేది పదార్థాన్ని, స్థల-కాలాల ద్వారా దాని కదలికలను, ప్రవర్తనను, సంబంధిత శక్తి, బలాలను అధ్యయనం చేసే ప్రకృతి శాస్త్రమని, భౌతికశాస్త్రం అత్యంత ప్రాథమిక శాస్త్రీయ విభాగాలలో ఒకటిగా విశ్వం ఎలా ప్రవర్తిస్తుందో అర్థం చేసుకోవడం దీని ప్రధాన లక్ష్యం అని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ పట్టేటి తెలిపారు. సోమవారం ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలోని భౌతిక శాస్త్ర విభాగ ఆధ్వర్యంలో "అడ్వాన్స్‌డ్ ఫంక్షనల్ డివైస్ మెటీరియల్స్"అనే అంశం పై జాతీయ సదస్సు నిర్వహించారు.ఆ సదస్సుకు ఆచార్య సంధ్యా కోల్ అధ్యక్షత వహించగా ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ పట్టేటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆచార్య రాజశేఖర్ భౌతిక శాస్త్ర ప్రాముఖ్యతను వివరించి భౌతిక శాస్త్ర విభాగ ఆచార్యులను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య ఉపన్యాసకులుగా భువనేశ్వర్‌లోని ఐఐటి కి చెందిన డాక్టర్ బత్తుల శివయ్య ధర్మో ఎలక్ట్రిక్ మెటీరియల్స్ మరియు డివైస్ ల గురించి విద్యార్థులకు అవగాహన కలిగించారు. కార్యక్రమంలో గౌరవ అతిథులుగా ప్రిన్సిపాల్ ఆచార్య కె.గంగాధర్, ఆచార్య ఉదయ్ కుమార్, ఆచార్య కె.మధుబాబు, ఆచార్య నాగరాజు, లింగరాజు, ఎన్. వీరయ్య, వివిధ విశ్వ విద్యాలయాలనుండి వచ్చిన అధ్యాపకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వీసీ రాజేశేఖర్ పట్టేటి


సదస్సులో పాల్గొన్న విద్యార్థులతో అన్‌లైన్ అషిక్ రహమాన్

యువతతోనే దేశం శక్తివంతం

ప్రజాశక్తి-గుంటూరు

దేశాన్ని అభివృద్ధితో పాటు శక్తివంతంగా తయారు చేయాలంటే యువతతోనే సాధ్యమని చెన్నైలోని ప్రొపెల్లర్ టెక్నాలజీస్ ఫౌండర్ సీఈవో, జఫీ రోబోట్స్ కో-ఫౌండర్ ఆషిక్ రహమాన్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో 'ఇట్స్ మై స్టోరీ' ఇతివృత్తంతో సోమవారం విద్యార్థులకు సదస్సును నిర్వహించారు. విద్యార్థుల్ని ఉద్దేశించి ఆన్‌లైన్‌లో ఆషిక్ రహమాన్ మాట్లాడుతూ కోవిడ్-19 సమయంలో కోవిడ్ బాధితులకు సేవలందించటానికి 100 రోబోలను తయారుచేసి తమిళనాడు ప్రభుత్వానికి అందజేశానని, వీటితో పాటు గడిచిన 6ఏళ్లలో 250కి పైగా విద్యాసంస్థలను సందర్శించి విద్యార్థులకు రోబోటిక్స్, 3డీ ప్రింటింగ్, డ్రోన్స్, మొబైల్ అప్లికేషన్స్, ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ అనే అంశాలపై వివరిస్తున్నట్లు వెల్లడించారు. విద్యార్థులందరూ ఎంటర్ ప్రెన్యూర్స్‌గా ఎదగాలన్నారు. కార్యక్రమంలో వివిధ విభాగాల డీన్లు, అధిపతులు, డైరక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు కౌన్సిల్ సాధారణ సమావేశం

ప్రజాశక్తి-తెనాలి:పురపాలక సంఘం సాధారణ సమావేశం మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు నిర్వహిస్తున్నట్లు చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదానసీం సోమవారం తెలిపారు. వాస్తవానికి ఉదయం 11.30 గంటలకు సమావేశం జరగాల్సి ఉండగా, అదే సమయంలో మార్కెట్ యార్డులో ముఖ్యమంత్రి సభా కార్యక్రమం ఉన్న నేపథ్యంలో కౌన్సిల్ సమావేశాన్ని సాయంత్రానికి వాయిదా వేశారు. సమావేశంలో 44 అంశాలతో కూడిన అజెండాపై చర్చ జరుగుతుందని, సభ్యులు విధిగా హాజరుకావాల్సిందిగా కోరారు.

ప్రచారానికే పరిమితమైన రైతు భరోసా పంపిణీ

ప్రజాశక్తి-తెనాలి: రైతు భరోసా పంపిణీ ప్రచారానికే పరిమితమని, ఏ ఒక్కరి లబ్ధి చేకూరటం లేదని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రాసద్ విమర్శించారు. సోమవారం సిఎం జగన్ తెనాలి వస్తున్న నేపథ్యంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వంతో పనిలేకుండా ప్రతి ఏటా రైతులకు రూ.13,500 చొప్పున చెల్లిస్తానని చెప్పి, మూడేళ్ళ నుంచి కేవలం రూ.7600 మాత్రమే ఇస్తున్నారన్నారు. రైతుల శ్రేయస్సు కోసమంటూ ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలతో ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ప్రభుత్వం చేసిన ఆర్భాటం ప్రకటనలకే పరిమితమైందని, ఫలితంగా రైతులు దళారుల చేతిలో తీవ్రగం నష్టపోయారని వాపోయారు. ప్రభుత్వాన్ని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్న విషయాన్ని గుర్తించి, ఇప్పటికైనా ప్రజాప్రయోజనాలకోసం పనిచేయాలని హితవు పలికారు.

వైద్యసేవలు నిలిపేయడం దుర్మార్గం

ప్రజాశక్తి-తెనాలి:ముఖ్యమంత్రి జగన్ తెనాలి రాక సందర్భంగా విద్యుత్ సరఫరా నిలిపివేసి, ప్రభుత్వ వైద్యశాల్లో వైద్యసేవలు నిలిపివేయటం దుర్మార్గమని జనసేన పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ విమర్శించారు. సిఎం సభ కోసం తరలిస్తున్న జనరేటర్ వాహనం ఢీకొని సోమవారం ఉదయం గరువుపాలెం వద్ద ముగ్గురు మహిళలు ప్రాణాలు కోల్పోయిన ఘటనపై ఆయన మాట్లాడారు. అత్యవసర సేవల కోసం తెనాలి జిల్లా వైద్యశాలకు తరలిస్తే సిఎం సభ సన్నాహక కార్యక్రమాలకు విద్యుత్ నిలిపివేశారని, వైద్య సేవలందించని కారణంగానే వారు మృతి చెందారని ఆరోపించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఏం సమాదానం చెబుతుందని ప్రశ్నించారు. కనీసం మృతుల కుటుంబాలను ఆదుకోవాలని, క్షతగాత్రులకైనా మెరుగైన వైద్యసేవ లందించాలని కోరారు.

'మిషన్ శోభకృత్'ను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

జిల్లాలో ప్రభుత్వం చేపట్టిన 'మిషన్ శోభకృత్' కార్యక్రమాన్ని జిల్లా అధికారులంతా తప్పని సరిగా విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అధికారులను ఆదే శించారు. కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శం కరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఆయా మండలాల స్పెషల్ ఆఫీ సర్లతో సోమవారం సాయంత్రం సమీక్ష సమావేశం నిర్వహించారు.

మొత్తం 9 అం శాలకు సంబంధించి 'మిషన్ శోభకృత్' ద్వారా గుర్తించిన ప్రభుత్వ సంస్థల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గుర్తించిన వివరాలను ఎంత మంది ఆయా శాఖల ప్రధాన అధికారులకు పంపారని ప్రశ్నించారు. ఎంత మంది ప్రజా విభాగాల వివ రాలను ఆయా శాఖల మండల తహ శీల్దార్, మండల అభివద్ధి అధికారులకు నివేదికను తయారు చేసి పంపారని అడిగి తెలుసుకున్నారు. అందులో కుర్చీలు,టేబుళ్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు పనికి రానివి, ఐరన్ వేస్ట్ ఎంత ఉందని అడిగారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పేరుకుపోయిన చెత్తా, చెదారం, ప్లాస్టిక్, నిరుపయోగ విద్యుత్ పరి కరాలు, పేపర్లు, పుస్తకాలు, చెక్క వస్తువులు, శిథిలావస్థకు చేరిన భవనాలు, సంపూర్తిగా మిగిలిపోయిన భవనాలు, నిరుపయోగంగా మారిపోయిన పాత వాహనాల వివ రాలను ఆయా మండలాల వారీగా జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యా శాఖలో సమయం దాటి పోయిన ప్రశ్న, జవాబు పత్రాలు, పాత పాఠ్య, రాత పుస్తకాలు, ఏళ్ల తరబడి పేరుకు పోయిన రికార్డులు, ప్రభుత్వ కార్యాలయాలకు సం బంధించిన పేపర్లు, పాత పుస్తకాలు, మాన్యువల్ ప్రకారం గుర్తించి, నిరుపయోగంగా మారిన వాటిని (డి.ఓ.ఎం) ద్వారా వేదికను తయారుచేసిన విధానాన్ని అడిగి తెలుసుకుని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం తొలగించే ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్



మందులు పంపిణీ చేస్తున్న పశువైద్యాధికారి వి.గోపాల్ నాయక్

నట్టల నివారణతో దూడల మరణాల నియంత్రణ

ప్రజాశక్తి-ఈపూరు

నట్టల నివారణ మందుతో దూడలలో మరణాల శాతాన్ని తగ్గించవచ్చని పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు పి శ్రీనివాసమూర్తి అన్నారు. మండలంలోని కొండ్రముట్లలో సోమవారం పశువిజ్ఞాన బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ పశుపోషకులు యాజమాన్య పద్ధతులను అవలంబించడం ద్వారా ఏడాదికో దూడ పొందవచ్చన్నారు. వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కొండ్రముట్ల పశువైద్యాధికారి వి.గోపాల్ నాయక్ మాట్లాడుతూ అధిక పాల ఉత్పత్తికి ఉపకరించే మేలైన పశుగ్రాసాల సాగు పై ఆసక్తి చూపాలన్నారు. విత్తన పొట్లేలు ఎంపికను తెలియజేశారు. వీర్ బ్యాక్ కంపెనీ ప్రతినిధులు ఈ సందర్భంగా రైతులకు మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు పరమేష్,నారాయణ పశు వైద్య సిబ్బంది రిజ్వాన,మౌనిక్ పాల్గొన్నారు.



నూరు శాతం ఉత్తీర్ణతకు సహకరించాలి

ప్రజాశక్తి - రొంపిచర్ల

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు తల్లిదండ్రులు సహకరించాలని ప్రధానోపాధ్యాయులు షేక్ మొహిద్దీన్ సాహెబ్ విజ్ఞప్తి చేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం తల్లి దండ్రుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా షేక్ మొహిద్దీన్ సాహెబ్ మాట్లాడుతూ వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు చెప్పారు. పదవతరగతి విద్యార్థులకు ఇళ్ళ వద్ద ప్రశాంత వాతావరణం కల్పించి, చదువుకునే విధంగా చేయాలని వారి తల్లి దండ్రులకు సూచించారు. విద్యార్థుల ప్రోగ్రెస్ వివరాలను ఎప్పటికప్పుడు వారి తల్లిదండ్రులకు తెలియ జేస్తున్నట్లు చెప్పారు. అనంతరం పాఠశాలలో ఇటీవల జరిగిన పరీక్షలలో పదవతరగతి విద్యార్థులకు వచ్చిన మార్కులను సబ్జెక్టుల వారీగా తల్లి దండ్రులకు వివరించారు. పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ టి. రామిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ కోసం పాదయాత్ర

ప్రజాశక్తి - రొంపిచర్ల



ఎస్సి వర్గీకరణ కోసం ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర సోమవారం మండల కేంద్రమైన రొంపిచర్లకు చేరుకుంది. రెండవ రోజు పాదయాత్రలో పాల్గొన్న నాయకులకు స్వాగతం పలికారు. ఎంఆర్‌పిఎస్ పల్నాడు జిల్లా కన్వీనర్ అద్దంకి బాబు మాట్లాడుతూ తమ అధినేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ పాదయాత్ర చేపట్టామన్నారు.రాబోయే బడ్జెట్ సమావేశాల్లో ఎస్‌సి వర్గీ కరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

విదేశీ విద్యపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి-నరసరావుపేట

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలోని కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో విదేశీ విద్యపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఓవర్సీస్ ఎడ్యుకేషన్ ఆఫ్ ఏపీ గవర్నమెంట్ అడ్వైజర్ డాక్టర్ అన్నవరపు కుమార్ ఈ సదస్సు నిర్వహించినట్లు కళాశాల డైరెక్టర్ కోమటినేని నాసరయ్య, ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విదేశీ విద్య పట్ల విద్యార్థులకు ఉన్న పలు సందేహాలను డాక్టర్ కుమార్ నివృతి చేశారని విదేశీ విద్య కోసం, విదేశాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాలకు సంబంధించిన కొన్ని అంశాలపై దీనికి సంబంధించి ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలు అవకాశాలను విద్యార్థులకు వివరించినట్లు తెలిపారు. విదేశీ విద్య ఉపాధి అవకాశాలకు సంబంధించి తమ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించి ఉపాధి అవకాశాలు మెరుగు పర్చాలన్న ఉద్దేశ్యంతో తమ కళాశాల ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహించినట్లు తెలిపారు. కళాశాల కంప్యూటర్ విభాగాధిపతి టి సురేఖ, కామర్స్ విభాగాధిపతి షేక్ సర్దార్, డాక్టర్ యోగేశ్వరరావు, టిపిఓ ఎం బాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో విద్యార్థులతో మాట్లాడుతున్న డాక్టర్ కుమార్. పక్కన కళాశాల డైరెక్టర్ నాసరయ్య, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు

నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

పురపాలక సంఘం సాధారణ సమావేశం మంగళవారం నిర్వహిస్తామని ఛైర్మన్ షేక్ రఫాని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు నిర్వహించే సమా వేశంలో అజెండాలోని 85 అంశాలపై చర్చిం చాల్సి ఉంటుందని, సభ్యులంతా సకాలంలో హాజరవ్వాలని కోరారు.

ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే చర్యలు తప్పవు : తహశీల్దార్

ప్రజాశక్తి - కారెంపూడి

ప్రభుత్వ స్థలాలను ఆక్రమించినా, విక్రయించినా కఠిన చర్యలు తీసు కుంటామని తహశీల్దార్ శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. సోమవారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ భూ ఆక్రమణలపై ఫిర్యాదులు వస్తున్నాయని, ఈ నేపథ్యంలో ప్రభుత్వ భూములను గుర్తించి సర్వే చేస్తామని చెప్పారు. ప్రభుత్వ భూమి అని నిర్ధా రించిన భూముల్లో బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు. విను కొండ రోడ్డులో కొందరు కాల్వలను సైతం ఆక్ర మించుకుంటున్నారని ఫిర్యాదులు వచ్చాయని, అక్కడ వెంటనే బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వ స్థలాల్లో అనుమతి లేకుండా మట్టి తోలడం, ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం వంటి వాటికి పాల్పడితే కేసులు నమోదు చేయిస్తామని హెచ్చరిం చారు. ప్రైవేటు భూములను ఇతరులు ఆక్రమించినా ఫిర్యాదు చేయాలని సూచించారు. అనుమతులు లేని లే అవుట్లపైనా చర్యలు తప్పవని హెచ్చరించారు.

జూలకంటి నోరు అదుపులో పెట్టుకోవాలి : వైసిపి

ప్రజాశక్తి-మాచర్ల



తెలుగుదేశం పార్టీ నాయకులు జూలకంటి బ్రహ్మారెడ్డిపై వైసిపి నాయకులు ధ్వజమెత్తారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ బోయ రఘురామిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకటరామిరెడ్డిల గురించి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలంటూ హెచ్చరించారు. అనంతరం, మార్కెట్ యార్డు ఛైర్మన్ తాడి వెంక టేశ్వరారెడ్డి, జిల్లా నాయకులు కుర్రి సాయిమార్కోండారెడ్డి మాట్లాడుతూ,మాజీ ఛైర్మన్ తురకా కిషోర్, మాచర్ల ఏసోబు మాట్లాడారు. వైసిపికి చెందిన ఒక ప్రజాప్రతినిధిని వైసిపి నాయకులే చంపి సదరు కేసులో తనను ఇరికించాలని చూస్తున్నారని బ్రహ్మారెడ్డి ఆరోపించడం సబబు కాదన్నారు. గతంలో కూడ ఇలాంటి ఆరోపణలు పలుసార్లు చేశారని అన్నారు. 2024 ఎన్నికలలో పోటి చేసేందుకు ప్రజాభిమానం సంపాందించాలి కాని, ఆవాకులు, చవాకులు పేలడం వలన ఉపయోగం లేదన్నారు. సమావేశంలో జడ్‌పిటిసి మల్లు స్వామి, నాయకులు బి. శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ పోలూరి నరసింహరావు, కౌన్సిలర్స్ మదార్‌సాహెబ్, షేక్ సుభాని పాల్గొన్నారు.

మాచవరంలో ఎమ్మెల్యే పర్యటన

ప్రజాశక్తి - రొంపిచర్ల



మండలంలోని మాచవరంలో సోమవారం గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి పర్యటించారు. గ్రామానికి విచ్చేసిన ఆయనకు వైసిపి నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. ఆ గ్రామానికి చెందిన వైసిపి నాయకులు బొబ్బిలి కోటిరెడ్డి గృహంలో జరిగిన శుభకార్యంలో ఆయన పాల్గొన్నారు. ఆ గ్రామానికి, తమ కుటుంబానికి మధ్య ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో వైసిపి మండల నాయకులు పి.చక్రారెడ్డి, పి.వేణుగోపాల్‌రెడ్డి, కె.వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌పై అట్రాసిటీ కేసు నమోదు చేయండి

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

కొమెరపూడి విఆర్‌ఒపై అక్రమంగా చేయిచేసుకున్న తహశీల్దార్ నగేష్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని జై భీం భారత్ పార్టీ నియోజక వర్గ కన్వీనర్ జొన్నలగడ్డ విజయ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పట్టణ పోలీస్‌స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేసి రెండు రోజులైనా ఎమ్మార్వోపై కేసు నమోదు చేయకపోవడాన్ని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వంలో దళితులకు రక్షణ లేకుండాపోయిందని విమర్శించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తహ శీల్దారుపై కేసు నమోదు చేయించాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్య క్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు.



రోగులకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి-అమరావతి

మండల పరిధి లేమల్లె గ్రామంలోని ఫ్యామిలీ పిజిషియన్ సెంటర్ నందు ఎంపీడీవో పిన్నింటి.మాధురి ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా వైద్య సిబ్బంది అనారోగ్యంతో ఉన్న రోగులను గుర్తించి వైద్య పరీక్షలు, మందులను అందించారు.ఎంపీడీవో టీబీ పేషెంట్లకు పౌష్టిక ఆహారాన్ని అందించారు.ఆమె మాట్లాడుతూఎటువంటి అసౌకర్యాలు కలగకుండా మంచానికే పరిమితమైన రోగుల ఇంటి వద్దకు వెళ్లి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆమె సూచించారు.ఈకార్యక్రమంలో డా.శివరత్నకుమార్,సిహెచ్ఓ ఆనందరావు, ఎం పి హెచ్ ఈ ఓ పూర్ణచంద్ర రెడ్డి,ఏఎన్ఎం,ఆశలు, డిఇఓ, పైలెట్లు పాల్గొన్నారు.

భావనా ఋషి కళ్యాణ మహోత్సవం

అమరావతిలో భద్రావతి సమేత భావనా ఋషి కళ్యాణ మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. పద్మశాలి బహుత్తమ కాటా బత్తుల శ్రీనివాసరావు, ఆలయ పూజారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం అన్నదాన కార్యక్రమం జరుగుతుందని కమిటీ వారు తెలిపారు.



సాంబశివరావును సత్కరిస్తున్న థియేటర్ కమిటీ సభ్యులు

ఎన్‌టిఆర్ శతాబ్ది ఉత్సవాల్లో రాజనందిని చిత్ర ప్రదర్శన

ప్రజాశక్తి-తెనాలి

శకపురుషుని శతజయంతి పేరిట మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారధ్యంలో స్థానిక బోస్‌రోడ్డులోని పెమ్మసాని థియేటర్‌లో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఎన్టీఆర్ నటించిన రాజనందిని చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. అలాగే కళాకారుల సత్కారాల్లో భాగంగా పట్టణానికి చెందిన ప్రముఖ సీనియర్ పౌరాణిక, సాంఘిక నాటక కళాకారుడు గాదె సాంబశివరావును థియేటర్ కమిటీ సత్కరించింది. కార్యక్రమంలో ముళ్ళపూడి వెంకట్, నల్లూరి శ్రీనివాస్, వేముల పల్లి మల్లిఖార్జునరావు, గాదె శంకరరావు, మందలపు వెంకటేశ్వరరావు, వెంకట శివప్రసాద్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గంజి చిరంజీవి

గ్లోబల్ పద్మశాలి అసోసియేషన్ ఆవిర్భావం

ప్రజాశక్తి - మంగళగిరి

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పద్మశాలీయులు ఐక్యంగా ముందుకు సాగితే రాజ్యాధికారం సాధ్యమౌతుందని ఆప్కో చైర్మన్, వైసీపీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు గంజి చిరంజీవి అన్నారు. దుబాయ్ వేదికగా ఈ నెల 25, 26 తేదీల్లో రెండు రోజులపాటు గ్లోబల్ పద్మశాలి సమ్మిట్ జరిగింది. ఇదే వేదికపై గ్లోబల్ పద్మశాలి అసోసియేషన్ ఆవిర్భావాన్ని ప్రకటించారు. ముఖ్యఅతిథిగా హాజరైన గంజి చిరంజీవి మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో మరింత రాణించాల్సిన అవసరం వుందన్నారు.చేనేతలకు సిఎం జగన్ ప్రాధాన్యమిస్తున్నారని, నాలుగు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేశారని చెప్పారు. కార్యక్రమంలో జె.శ్రీనివాసరావు, పి.లక్ష్మీభీమేష్, వి.సరళాదేవి, పి.రాజు, ఎ.నాగేశ్వరరావు, కల్యాణి, తెలంగాణ ఎమ్మెల్సీ ఎల్.రమణ, వరంగల్ మేయర్ జి.సుధారాణి పాల్గొన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న టిడిపి నాయకులు

ఓటును తొలగించడం సరికాదు

ప్రజాశక్తి- పొన్నూరు రూరల్

ఓటరు గుర్తింపు కార్డుకు ఆధార్ అనుసంధానించకుంటే ఓటును తొలగిస్తామని చెప్పడం సరికాదని, ఓటర్లను తొలగిస్తామన్న అధికారులపై చర్య తీసుకోవాలని టిడిపి నాయకులు అన్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొన్నూరు నియోజకవర్గంలో గత కొంతకాలంగా బిఎల్ఓ లెవెల్ ఆఫీసర్స్ ఓటర్ గుర్తింపు కార్డుకు ఆధార్ కార్డు అనుసంధానం చేస్తున్నారని, కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఓటర్ గుర్తింపు కార్డుకు ఆధార్ కార్డు అనుసంధానం తప్పనిసరి అని తెలియజేయలేదని వాపోయారు. అది కేవలం ఆప్షనల్ మాత్రమే అని తెలియ చేస్తున్నారని, కానీ బూత్ లెవెల్ ఆఫీసర్స్ ఓటర్ గుర్తింపు కార్డుకు ఆధార్ కార్డుని అనుసంధానం చేయని ఓటర్లను ఫోన్లు ద్వారా, నోటీసులు ద్వారా మీ ఓటును తొలగిస్తామని బెదిరిస్తున్నారని, ఇది సరికాదని వారు వాపోయారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మాదాల వెంకటేశ్వరరావు, గుంటూరు పార్లమెంటరీ రైతు విభాగ ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు, పొన్నూరు మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

కెఎల్‌యులో ఫెమ్‌ఫ్లేర్ జాతీయ మహిళా ఉత్సవం



పోస్టర్ విడుదల చేస్తున్న విసి. డాక్టర్ జి. పార్థసారధి తదితరులు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కెఎల్ విశ్వవిద్యాలయంలో మార్చి 2న జాతీయ స్థాయి అంతర్ కళాశాలల మహిళా ఉత్సవాన్ని ఫెమ్ ఫ్లేర్ అనే పేరుతో నిర్వహిస్తున్నట్లు కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్ కార్యదర్శి కోనేరు కాంచనలత అన్నారు. జాతీయ స్థాయిలో పలువురు మహిళా ప్రతినిధులు ఈ ఉత్సవానికి హాజరవుతారని ఆమె తెలిపారు. సోమవారం వర్శిటీ ప్రాంగణంలో కాంచనలత విసి డాక్టర్ జిపార్థసారధి, రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.జగదీష్‌లతో కలిసి ఉత్సవ పోస్టర్‌ను విడుదల చేశారు. ఐక్యరాజ్య సమితి ఇచ్చిన సూచన మేరకు ఎంబ్రేస్ ఈక్వాలిటీ అనే అంశంతో కెఎల్‌యులో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిరవహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఫెమ్ ఫ్లేర్ ఉత్సవ కన్వీనర్లు డాక్టర్ హేమదివ్య, డాక్టర్ కె.రూత్ రమ్య మాట్లాడుతూ ఈ ఉత్సవంలో పాల్గొనదలచిన వారు కెఎల్‌యు వెబ్ సైట్‌లో ఉచితంగా నమోదు చేసుకోవచ్చునని అన్నారు. మార్చి 2వ తేదిన పగలు, రాత్రి జరిగే ఈ ఉత్సవంలో ఫ్యాషన్ షో, టెక్నికల్, నాన్ టెక్నికల్ వంటి కార్యక్రమాలతో పాటు పలు రకాలైన వర్క్ షాపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అత్యంత ప్రతిభ కనబర్చిన వారికి రూ. 1లక్ష వరకు బహుమతులను అంద జేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయం వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధ సారధి, ప్రో విసి.డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.జగదీష్, ఎం.హెం.ఎస్.డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు, ఉత్సవ కో-కన్వీనర్లు డాక్టర్ ఎ.ప్రియ, డాక్టర్ పి.రాజరాజేశ్వరి, కె.సోని, మహిళా ఫోర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.పూజిత పాల్గొన్నారు.

18న ప్రత్యేక లోక్ అదాలత్



ప్రజాశక్తి-తెనాలి

జాతీయ, రాష్ట్ర, జిల్లా న్యాయసేవాధికార సంస్థల ఆధ్వర్యంలో మార్చి 18న ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, 11వ అదనపు జిల్లా జడ్జి జి.మాలతి సోమవారం తెలిపారు. లోక్ అదాలత్‌లో ఫ్యామిలీ కేసులు, కుటుంబ తగాదాలు, విని యోగదారుల కేసులు పరిష్కరించుకోవచ్చునన్నారు. లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకుంటే కక్షిదారులకు సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు. స్థానిక కోర్టు భవనాల ప్రాంగణంలో ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకూ జరిగే లోక్ అదాలత్‌ను కక్షిదారులు, న్యాయవాదులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



మహిళకు ట్రై సైకిల్ అందజేస్తున్న టిడిపి నాయకులు

మహిళకు ట్రైసైకిల్ అందజేత

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని కొలనుకొండ గ్రామంలో కదలలేని మహిళ జాలాది మణెమ్మకు, టిడిపి నాయకులు సోమవారం ట్రైసైకిలను అందజేశారు. కొన్నాళ్ల క్రితం ప్రమాద రీత్యా, కాలుకు దెబ్బ తగిలి కదల లేని స్థితిలో ఉన్న జాలాది మణెమ్మ టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌కు అర్జీ పెట్టుకున్నారు. స్పందించిన నారా లోకేష్ ట్రై సైకిలను బాధితురాలికి అందజేయాలని ఆదేశాలు ఇవ్వడంతో ట్రై సైకిలను అందజేశామని టిడిపి తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కొలనుకొండ గ్రామ అధ్యక్షులు కంచర్ల రంగారావు, తురక ఏలియా, పి. శ్రీనివాసరావు, ఎన్. శ్రీనివాసరావు, ఎన్. నాగరాజు, జి. రంగారావు, పి.దాసు, ఎన్. నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత వైసిపికి లేదు

ప్రజాశక్తి -పొన్నూరు రూరల్

అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత వైసిపికి లేదని, అన్ని శాఖలలో అధికారులే మధ్యవర్తులుగా అమాయక ప్రజల నుండి డబ్బులు దండుకొని ప్రజాప్రతినిధులకు అందిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే సంగం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ దుయ్యబట్టారు. టిడిపి పిలుపుమేరకు ఇదేం ఖర్మరా మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా సోమవారం 7 వవార్డులో ఆయన పర్యటించారు.ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను ఆయన వివరించారు. ప్రజలు వారి సమస్యలను నరేంద్రకు తెలిపారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు లంచాలతో అవినీతిమయంగా మారారని పేద అమాయక ప్రజల నుండి దోచుకున్న డబ్బు ప్రజా ప్రతినిధులు అందిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. టిడిపి నాయకులు పటాన్ అహ్మద్ ఖాన్ ,బండ్లమూడి బాబురావు,నరేష్, షేక్ బాజీ సాహెబ్, పఠాన్ ఫిరోజ్ ఖాన్, టి లక్ష్మీనారాయణ చౌదరి, ఆర్య ప్రసాద్ సిలార్ భాష,జానీ భాషా బేగ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్

అరుణాచలానికి ప్రత్యేక బస్సు సర్వీసులు

ప్రజాశక్తి -పొన్నూరు రూరల్

మార్చి 7వ తేదీ పౌర్ణమి సందర్భంగా గిరి ప్రదక్షణకు పొన్నూరు డిపో నుండి అరుణచలానికి స్పెషల్ బస్సులు ఏర్పాటు చేశామని డిపో మేనేజర్ టి శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ బస్‌లు మార్చి 5 వ తేది రాత్రి 2.00 గంటలకు పొన్నూరులో బయలు దేరి, శ్రీ కాళహస్తి, కాణిపాకం,శ్రీ పురం గోల్డెన్ టెంపుల్ దర్శించు కొంటూ మార్చి 6 తేదీన సాయంత్రానికి అరుణా చలం చేరుకుంటాయని, అరుణా చలేశ్వరుని దర్శిచుకొని మార్చి 7వ తేదీన సాయంత్రం అరుణాచలంలో బయలు దేరి 8వతేదీన ఉదయం 6:30 గంటలకు పొన్నూరు చేరుతా యని తెలయజేశారు. ఈ సదవకాశంను పొన్నూరు మరియు పరిసర ప్రాంత ప్రజలు ఉపయోగించుకోవాలని ఒక్కో టికెట్ ధర రూ. 2400 ఉంటుందన్నారు. సమాచారం కోసం ఫోన్ నెం-7382892615,7382892507 ,995922526 లను సంప్రదించాలని డిపో మేనేజర్ శ్రీనివాస్ కోరారు.



తహశీల్దార్‌ను సత్కరిస్తున్న సంఘం నాయకులు

తహశీల్దార్ నాగిరెడ్డికి సత్కారం

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి మండలానికి నూతనంగా నియమితులైన తహశీల్దార్ నాగిరెడ్డిని డీలర్ల సంక్షేమ సంఘం నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహశీల్దార్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు డి.బ్రహ్మానందరావు, ఎస్.విజయ, ఎం.నాగేంద్రం, యర్రబాబు, శేఖర్ పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ , ఇన్‌సెట్‌లో కోటేశ్వరరావు(ఫైల్)

టిడిపి నాయకులు కోటేశ్వరరావు మృతి

ప్రజాశక్తి - చేబ్రోలు

మండలంలోని నారాకోడూరుకు చెందిన టిడిపి సీనియర్ నాయకులు, జిల్లా అధికార ప్రతినిధి నన్నపనేని కోటేశ్వరరావు(57) సోమవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు భార్య,ఇద్దరు కుమారులు ఉన్నారు. కోటేశ్వరరావు భౌతికకాయాన్ని సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ సందర్శించి నివాళు లర్పించారు. టిడిపి ఆవిర్భావం నుండి కోటేశ్వరరావు పార్టీలో కొనసాగుతున్నారని, 30 ఏళ్లపాటు టిడిపి మండల అధ్యక్షునిగా పని చేశారని కొనియాడారు. నివాళులర్పించిన వారిలో టిడిపి నాయకులు, ప్రముఖులు ఉన్నారు. అంత్యక్రియలు మంగళవారం ఉదయం నారాకోడూరులో నిర్వహిస్తామని కుటుంబీకులు తెలిపారు.



విద్యార్థులకు భోజన ప్లేట్లు అందజేస్తున్న క్లబ్ సభ్యులు

విద్యార్థులకు ప్లేట్లు అందజేత

ప్రజాశక్తి- పొన్నూరు రూరల్

నిడుబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పొన్నూరు రోటరీ క్లబ్ తరపున దాత దాసరి విజయకుమార్ 45 కేజీలు గల రూ.12,000 విలువైన 200 స్టీలు భోజన ప్లేట్లను విద్యార్థులకు సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు ఆర్.వసుందరాదేవి పాల్గొని దాతల సహాయాన్ని కొనియాడారు. రోటరీ అధ్యక్షులు బోడపాటి రామారావు మాట్లాడుతూ రోటరీ క్లబ్ ద్వారా పాఠశాలల్లో బెంచీలు, పుస్తకాలు తదితర సౌకర్యాలు కల్పించి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. రోటరీ సేవలో సహకారాన్ని అందిస్తున్న దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దాసరి విజయకుమార్, ఫిరోజ్ ఖాన్, రోటరీ అధ్యక్షుడు రోటరీ సెక్రెటరీ బి.శ్రీనివాసరావు, రాధాకృష్ణ, కె.ఆంజనేయులు , ఎన్ .బాలకృష్ణ, ఎన్ .మేగనాథ్, శివరామకృష్ణ, టి.భాను, ఎం.ఎంకుద్దూస్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు


మాట్లాడుతున్న నాయకులు

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 55 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, మెగా డిఎస్‌సి విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యాయామ విద్య పోరాట కమిటి రాష్ట్ర కార్యదర్శి ఎస్.బుజ్జిబాబు డిమాండ్ చేశారు. సోమవారం బ్రాడీపేటలోని డివైఎఫ్ఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడున్నరేళ్లుగా డిఎస్‌సి నోటిఫికేషన్ ఇవ్వకుండా నిరుద్యోగులను ప్రభుత్వం మోసం చేస్తోందన్నారు. అభ్యర్థులు ఎంతో ఆశతో కోచింగ్ సెంటర్లలో చదువుతూ ఉండి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. ప్రతిఏటా డిఎస్‌సి ఇస్తామన్న వాగ్దానాన్ని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని కోరారు. సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ వై.కృష్ణకాంత్, నాయకులు ఎం.కిరణ్‌కబీర్ పాల్గొన్నారు.

తహశీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి



ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : కొమెరపూడి విఆర్‌ఎపై చేయి చేసుకున్న తహశీల్దార్ కె.నగేశ్‌పై చర్యలు తీసుకోవాలని ఎపి ఎన్జీవోల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ పెండెం మణిరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక ఎన్జీవో హోం ఎదుట సోమవారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సుభాని, సాల్మన్‌రాజు, పి.వెంకటేశ్వర్లు, ఆగస్టస్ బాబు, క్రోసూరు ఏపీఎన్జీవో అధ్యక్షులు జి.సునీల్ పాల్గొన్నారు.

మున్సిపల్ స్కూల్స్ హెచ్‌ఎంలకు డిడిఒ అధికారాలు

పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావుకు ఉపాధ్యాయుల అభినందనలు



లక్ష్మణరావుకు బొకే అందచేస్తున్న ఉపాధ్యాయులు, నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు

విద్యాశాఖలో విలీనమైన మున్సిపల్ పాఠశాలల హెచ్‌ఎంలకు డిడిఒ పవర్స్ ఇస్తూ ఉత్తర్వులు విడుదలైన నేపథ్యంలో మున్సిపల్ టీచర్లు పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు టీచర్లు స్థానిక బ్రాడీపేటలోని యుటిఎఫ్ కార్యాలయంలో కెఎస్ లక్ష్మణరావును కలిశారు. మున్సిపల్ హెచ్‌ఎంలకు డిడిఒ పవర్స్ ఇవ్వాలని 8 నెలలుగా యుటిఎఫ్, పిడిఎఫ్ ఎమ్మెల్సీలు పెద్ద ఎత్తున కృషి చేసి, సాధించారని అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో బిల్లులు మంజూరులో తీవ్ర జాప్యం జరిగేదని, ప్రతి ఉపాధ్యాయుడూ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ అవస్థ పడేవారని, ఇప్పుడు ఆ సమస్యలు తొలగిపోనున్నట్లు గుంటూరు మున్సిపల్ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.చిన్నయ్య, కె.ప్రభూజీ అన్నారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ భవిష్యత్‌లోనూ ఈ కృషి కొనసాగుతుందని, ప్రమోషన్లు, బదిలీలు, పోస్ట్ అప్‌గ్రేడేషన్, మౌలిక వసతుల గ్రాంట్లు మొదలైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, ఎం.కళాధర్, రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు, హెచ్‌ఎంలు సుధారాణి, వేణుగో పాల్, శ్రీనివాసరావు, రెహ్మాన్, కోటిరెడ్డి, కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.


ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరిస్తున్న హెచ్‌ఎం తదితరులు

'పది' విద్యార్థులకు ప్రజ్ఞా వికాసం పరీక్ష

ప్రజాశక్తి - రెంటచింతల

ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజ్ఞా వికాసం పరీక్ష పదో తరగతి పరీక్షలకు ఎంతో ఉపయుక్తమని ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా కార్యదర్శి రాజు అన్నారు. రెంటచింతల మండలం పాత పాల్వాయిలోని జెడ్‌పి విద్యార్థులకు సోమవారం పరీక్ష నిర్వహించగా ప్రశ్నా పత్రాలను హెచ్‌ఎం నాగేంద్రమ్మ ఆవిష్కరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం చేపట్టామని విద్యార్థులు పాఠ్యాంశాలను పునరుచ్ఛరణ చేసుకోవడానికి ఈ పరీక్ష దోహదం చేస్తుందని రాజు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు కె.జ్యోతిష్‌కుమార్, ఒర్సు సాగర్‌బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కేంద్ర బడ్జెట్‌పై సిపిఎం నిరసన

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

కేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందని సిపిఎం పట్టణ కార్యదర్శి డి.విమల విమర్శించారు. ఈ మేరకు ఆ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం నిరసన తెలిపారు. విమల మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు, విభజన హామీల అమలు గురించి బడ్జెట్లో ప్రస్తావించలేదన్నారు. జీఎస్టీ పేరుతో చేనేత పరిశ్రమ నుంచి రూ.వేల కోట్లు దండుకుంటూ బడ్జెట్లో మాత్రం రూ.200 కోట్లే కేటాయించారని, చేనేతను నాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను విస్మరించిన బడ్జెట్ కార్పొరేట్లకు మాత్రం మేలు చేకూర్చేలా ఉందని అన్నారు. అనంతరం తహశీల్దార్ కె.నగేష్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కె.శివదుర్గారావు, జి.రజని, ఆర్.పురుషోత్తం, జి.ఉమశ్రీ, పి.ప్రభాకర్, జె.రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల క్రీడాపోటీలు స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి-గుంటూరు



ట్రోఫీ అందచేస్తున్న రాయపాటి శ్రీనివాస్ తదితరులు

ఆధునిక యుగంలో సెల్‌ఫోన్‌లో ఆటలకు ప్రాధాన్యమిస్తున్న తరుణంలో ఉపాధ్యాయుల క్రీడా పోటీలు విద్యార్థులకు స్ఫూర్తినిస్తాయని ఏపీ కాలేజి టీచర్స్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.వీరభద్రరావు అన్నారు. ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజీలో రెండ్రోజులుగా నిర్వహిస్తున్న బ్యాడ్మింటన్ పోటీలు సోమవారం ముగిశాయి. విజేతలకు బహుమతులను వీరభద్రరరావు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ తమ కళాశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో అధిక సంఖ్యలో జట్లు పాల్గొనటం ఆనందదాయకమన్నారు. గెలుపొందిన వారికి కళాశాల ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ఉపాధ్యక్షులు జగర్లమూడి మురళిమోహన్, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ గౌరీశంకర్, బాడ్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సి.చంద్రశేఖర్ తదితరులు అభినందనలు తెలిపారు.


అంగన్వాడీ కేంద్రంలో పరిశీలిస్తున్న కేంద్ర బృందం

గ్రామాల్లో అభివృద్ధిపై కేంద్ర బృందం పరిశీలన

ప్రజాశక్తి - దుగ్గిరాల

గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి, వాటిపై ప్రజలు, ప్రజాప్రతినిధులకు ఉన్న అవగాహనపై పరిశీలన కోసం కేంద్ర బృందం దుగ్గిరాల మండలానికి సోమవారం వచ్చిందిన కేంద్ర ప్రభుత్వ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు చెందిన డైరెక్టర్ రమిత్ మయూరియా, మరో ఇద్దరు కన్సల్టెన్సీలు అయిన నిలయ కుమార్ సింగ్, సత్రెంద్ర జహ కలిసి మండలంలోని చిలువూరు, చినపాలెం గ్రామాల్లో పర్యటించారు. స్థానిక సచివాలయాలు, అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఉపాధి హామీ చట్టం, ప్రభుత్వ పథకాల అమలు తీరు, జల్‌జీవన్ మిషన్, పింఛన్ల పంపిణీ, 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం, పారిశుధ్యం, ఆరోగ్యం, గ్రామ సభల నిర్వహణ, డ్వాక్రా గ్రూపులు పనితీరు, గ్రామీణ అభివృద్ధి ప్రణాళికలు తయారు చేస్తున్నారా? లేదా? మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై ప్రజాప్రతినిధులు, ప్రజలకు ఉన్న అవగాహనను పరిశీలించారు. పథకాల అమలు తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి కేశవరెడ్డి, ఎంపిడిఒ కుసుమ శ్రీదేవి, ఇఒపిఆర్‌డి ఎన్.శ్రీనివాసరావు, పద్మాకర్, చిలువూరు సర్పంచ్ మాణిక్యం, కార్యదర్శి లక్ష్మీ పాల్గొన్నారు.



కెఎల్‌యులో సాంకేతిక ఉత్సవం ప్రారంభం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కెఎల్ విశ్వవిద్యాలయంలో సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 27, 28 తేదీల్లో అద్వితీయ 2కె-23 పేరుతో జాతీయస్థాయి సాంకేతిక ఉత్సవాన్ని సోమవారం ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరైన భారత జాతీయ రహదారుల సంస్థ రీజనల్ ఆఫీసర్ ఆర్.కె..సింగ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. మరో అతిథి ఎపి ట్రాన్స్‌కో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ గోవిందరాజులు మాట్లాడుతూ భవన పునాదుల నిర్మాణం మెలకువలు వివరించారు. ఇదిలా ఉండగా ఈ ఉత్సవంలో వెబినార్‌లు, వర్క్‌షాప్‌లు, పారిశ్రామిక ఉపన్యాసాలు, నాన్‌టెక్నికల్ కార్యక్రమాలు ఉంటాయని సివిల్ విభాగాధిపతి హేమంతరాజ తెలిపారు. ప్రతిభ చూపిన వారికి నగదు ప్రోత్సాహకాలు ఉంటాయన్నారు. సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని చెప్పారు. వైస్ ఛాన్సలర్ డాక్టర్ పార్థసారదివర్మ, ప్రో.విసి డాక్టర్ ఎన్.వెంకట్‌రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.జగదీష్, ప్రిన్సిపాల్ డాక్టర్ రామక్రిష్ణారావు, విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ హనుమంతరావు, కన్వీనర్లు డాక్టర్ ఎవి.రావు, డాక్టర్ పోలురాజు, అధ్యాపకులు, వివిధ కాలేజీల విద్యార్థులు పాల్గొన్నారు.


సైన్స్ ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న లక్ష్మణరెడ్డి, కన్న మాస్టారు తదితరుల

సృజనాత్మకతను ప్రోత్సహిస్తున్న సైన్స్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి-గుంటూరు

కన్నా విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సైన్స్ ఎగ్జిబిషన్ విద్యార్థులలో సృజనాత్మకతను ప్రోత్సహిస్తుందని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వి.లక్ష్మణరెడ్డి అన్నారు. స్థానిక పాతగుంటూరులోని కన్న స్కూల్లో నిర్వహిస్తున్న ప్రదర్శనను రెండోరోజైన సోమవారం లక్ష్మణరెడ్డి సందర్శించారు. 600 నమూనాలను ప్రదర్శిస్తూ 1200 మంది విద్యార్థులు భాగస్వాములు కావటం అభినందనీయమన్నారు. విద్యార్థుల్లో మూఢవిశ్వాసాలను రూపుమాపి శాస్త్రీయ భావజాల వ్యాప్తికి సైన్స్ తోడ్పడుతుందని చెప్పారు. పౌష్టికాహారం, మంచి అలవాట్లు కంప్యూటర్ల వినియోగం, తదితర శాస్త్రీయ అంశాలతో కూడిన ప్రదర్శనలు విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులను ఆకట్టుకుంటున్నాయి. కార్యక్రమంలోగుంటూరు నగర కార్పొరేషన్ సెక్రటరీ రామారావు, కన్నా విద్యాసంస్థల వ్యవస్థాపకులు కన్నా మాస్టారు, ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.